ప్రజాశక్తి
బుధవారం 28 డిసెంబర్ 2022
5
కర్నూలు

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్ కోటేశ్వరరావు

అభివృద్ధి బాటలో పసుపుల

- రూ.కోటికి పైగా రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణ పనులు - నాడు-నేడుతో మారుతున్న పాఠశాలల రూపురేఖలు
- అందుబాటులోకి సచివాలయాలు, హెల్త్ సబ్ సెంటర్, ఆర్‌బికెలు - నిధులు సమృద్ధిగా లభిస్తే అభివృద్ధి పరుగులు

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

పసుపుల గ్రామం ప్రస్తుతం అభివృద్ధి బాటలో పయనిస్తోంది. కర్నూలు నగరానికి అత్యంత సమీపంలో ఉన్న ఈ గ్రామంలో ఒకప్పుడు కనీస సదుపాయాల్లేక గ్రామస్తులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. పంచాయతీ పరిధిలోని కుగ్రామాలైన సూది రెడ్డి పల్లె, నూతనపల్లె వాసులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి మారుతోంది. గ్రామంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

పసుపుల గ్రామంలో కేవలం రోడ్లు కాలువల నిర్మాణానికి ఇప్పటివరకు రూ.కోటికిపైగా ఖర్చు చేశారు. పసుపుల పంచాయతీలో ప్రజల రాకపోకలు సౌకర్యంతంగా ఉన్నాయి. ఒకప్పుడు ఆ కాలనీలోని కొన్ని వీధుల్లో వెళ్లేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ప్రస్తుతం నంద్యాల ప్రధాన రహదారి నుంచి పసుపుల, సూదిరెడ్డిపల్లె మీదుగా నందికొట్కూరు రోడ్డును అనుసంధానిస్తూ విశాలమైన రోడ్డు నిర్మాణం చేపట్టారు. నంద్యాల, నందికొట్కూరు రోడ్డు మీదుగా పసుపుల గ్రామానికి రాకపోకలు మరింత సులభతరమయ్యాయి. ఇవే కాకుండా పంచాయతీ పరిధిలో పాఠశాల అదనపు గదుల నిర్మాణంలో భాగంగా నాడు-నేడు పనుల కింద ఉర్దూ పాఠశాలకు రూ.16 లక్షలు, ఎంపిపి పాఠశాలకు రూ.20 లక్షలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు రూ.24 లక్షలు కేటాయించి పనులు పూర్తి చేశారు. పంచాయతీ పరిధిలో రెండు సచివాలయాల నిర్మాణానికి రూ.30 లక్షల చొప్పున నిధులతో నిర్మాణం పూర్తి చేశారు. రూ.21.5 లక్షలతో రైతు భరోసా కేంద్ర నిర్మాణం చేపట్టారు. మరో రూ.17.5 లక్షలతో ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్‌ను నిర్మించారు. పంచాయతీ పరిధిలో తాగునీటి అవసరాలను తీర్చేందుకు నూతన పైపులైన్ల విస్తరణ, బోర్ వెల్ ఏర్పాటు చేశారు. స్థానిక ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. వీటి పట్ల గ్రామస్తులు హర్షం చేస్తున్నారు. మరిన్నీ నిధులు కేటాయిస్తే గ్రామాభివృద్ధి మరింత ముందుకు వెళ్లే అవకాశం ఉంది.

గ్రామాభివృద్ధే లక్ష్యంగా ముందుకు

- బొగ్గుల శీలమ్మ, సర్పంచి, పసుపుల

గ్రామ పంచాయతీ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం. ఉన్న అవకాశాలను వినియోగించుకొని గ్రామాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్నాం. గ్రామంలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పనకు సాయ శక్తుల కృషి చేస్తున్నాం. పంచాయతీ పరిధిలో ఇప్పటికీ గ్రామాల అనుసంధాన రోడ్లు మెరుగు పడాల్సి ఉంది. ప్రభుత్వం సహకరిస్తే మరిన్నీ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాం. 14, 15వ ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు విడుదల చేసి వాటిని ఖర్చు చేసే అధికారం సర్పంచులకు ఇవ్వాలి. అప్పుడే స్థానిక సంస్థల ఏర్పాటు లక్ష్యం నెరవేరుతుంది.

ప్రభుత్వ నిధులతో గ్రామాభివృద్ధి

- వై.హేమంత్ కుమార్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోంది. అందులో భాగంగా నాడు-నేడు పనుల కింద విద్య, వైద్య రంగంలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా పాఠశాలలు, హెల్త్ సెంటర్లను, రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని భరోసా కేంద్రాలను సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజల వద్దకు చేర్చేందుకు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసింది. పంచాయతీ అభివృద్ధి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తున్నాం.

రూ.52.79 కోట్లు

లబ్ధిదారుల ఖాతాల్లో జమ

- కలెక్టర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో వివిధ పథకాల కింద అర్హులై ఉండి, మిగిలిపోయిన 27,395 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం రూ.52.79 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసిందని కలెక్టర్ పి.కోటేశ్వరరావు తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ఆయా పథకాలకు సంబంధించిన నగదును బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా కలెక్టరేట్ నుంచి కలెక్టర్, అధికారులు, లబ్ధిదారులు వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోటేశ్వరరావు మాట్లాడారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలనే ఆశయంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందని వారికి మరో అవకాశం కల్పించి ఏటా రెండుసార్లు ప్రభుత్వం లబ్ధి చేకూరుస్తోందని చెప్పారు. సాంకేతిక కారణాల వల్ల పథకాలు రాని వారు ఒక నెలలో మళ్లీ దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో వివిధ పథకాలకు సంబంధించిన 27,395 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయంగా రూ.52.79 కోట్ల నగదు లబ్ధి చేకూర్చిందన్నారు. వైఎస్‌ఆర్ పెన్షన్ కానుక ద్వారా 8,860 మంది లబ్ధిదారులకు రూ.2.43 కోట్లు, జగనన్న అమ్మ ఒడి పథకం ద్వారా 1,885 మందికి రూ.2.45 కోట్లు, వైఎస్‌ఆర్ వాహన మిత్ర ద్వారా 348 మందికి రూ.34.80 లక్షలు, వైఎస్‌ఆర్ కాపు నేస్తం ద్వారా 77 మంది విద్యార్థులకు రూ.11.55 లక్షలు, వైఎస్‌ఆర్ నేతన్న నేస్తం ద్వారా 110 మంది లబ్ధిదారులకు రూ.26.40 లక్షలు, వైఎస్‌ఆర్ చేయూత ద్వారా 1,820 మంది లబ్ధిదారులకు రూ.3.41 కోట్లు, జగనన్న విద్యా దీవెన ద్వారా 6,588 మంది విద్యార్థులకు రూ.13.17 కోట్లు, ఈబీసీకి సంబంధించి 19 మంది విద్యార్థులకు రూ.2.85 లక్షలు, జగనన్న చేదోడు పథకం ద్వారా 24 మంది లబ్ధిదారులకు రూ.2.40 లక్షలు, జగనన్న వసతి దీవెన ద్వారా 849 మంది లబ్ధిదారులకు రూ.75.76 లక్షలు లబ్ధి చేకూరినట్లు తెలిపారు. ఖరీఫ్ 2021 పంట బీమాకు సంబంధించి 6,815 మంది మిగిలిపోయిన రైతులకు రూ.29.78 కోట్లు లబ్ధి చేకూరినట్లు వివరించారు. జిల్లాలో నూతనంగా 3,251 రేషన్ కార్డులు, 6,987 ఆరోగ్యశ్రీ కార్డులు, 4,920 ఇళ్ల పట్టాలు మంజూరు చేసినట్లు చెప్పారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ శ్రీధర్, డిఆర్‌డిఎ పీడీ వెంకట సుబ్బయ్య, వ్యవసాయ శాఖ జెడి వరలక్ష్మి, జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజా రఘువీర్, బీసీ కార్పొరేషన్ ఈడీ నాగేశ్వర రావు, చేనేత, వస్త్ర, జౌళి శాఖ ఎడి పాల్గొన్నారు.

కర్నూలులో హైకోర్టుకు బిజెపి కట్టుబడి ఉంది

- రాష్ట్ర ప్రభుత్వం రాజకీయం చేస్తుంది
- మాజీ ఎంపీ టిజి.వెంకటేష్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చరల్

కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు బిజెపి కట్టుబడి ఉందని, వైసిపి ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదన పంపకుండా రాజకీయం చేస్తుందని మాజీ ఎంపి టిజి.వెంకటేష్, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి అన్నారు. బిజెపి ఎమ్మెల్సీ పట్టభద్రుల అభ్యర్థిగా రాఘవేంద్రను ప్రకటించిన అనంతరం వారు మంగళవారం మౌర్య ఇన్‌లోని పరిణాయ ఫంక్షన్ హాలులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2.90 లక్షల మంది పట్టభద్రుల ఓటర్లుగా నమోదు అయ్యారని, దాదాపు 90వేల మందిని బిజెపి తరుపున ఓటర్లుగా నమోదు చేయించిందన్నారు. హైకోర్టు కర్నూలులో ఉండాలని బిజెపి రాయలసీమ డిక్లరేషన్‌లో కూడా చెప్పిందన్నారు. హైకోర్టుపై కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రతిపాదన రాలేదని అన్నారు. రాష్ట్రహై కోర్టు, సుప్రీం కోర్టు, కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రపతి అనుకూలంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలన్నారు. అధికార వైసిపి దొంగ ఓట్లతో విజయం సాధించాలని చూస్తుందని ఆరోపించారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు పోలంకి రామస్వామి, బిజెపి నాయకులు కాలింగి నరసింహవర్మ, బ్రహ్మం, కాశీ విశ్వనాథ్, ప్రభాకర్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కెవిఆర్ విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపల్

కెవిఆర్ విద్యార్థినులకు

బహుమతుల పంట

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి వ్యాసరచన, వక్తృత్వ, రచనా పోటీల్లో కెవిఆర్ విద్యార్థినులు బహుమతులు సాధించటం సంతోషకరమని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్.ఎం.ఇందిరా శాంతి అన్నారు. కళాశాల విద్యార్థినులు జిల్లా స్థాయిలో 12 మంది, రాష్ట్రస్థాయిలో ముగ్గురు గెలుపొందారు. జిల్లాస్థాయిల్లో 2వేల రూపాయిలు, రాష్ట్ర స్థాయిలో రూ.17, 500 మొత్తం రూ.58,500 నగదు బహుమతిని, సర్టిఫికెట్లను బహుమతిగా పొందారన్నారు.

మహిళ రక్షణలో పాలకులు విఫలం : ఐద్వా

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మహిళలు, చిన్నారులపై దాడులు, అత్యాచారాలు, హత్యలను అరికట్టడంలో పాలకులు విఫలమయ్యారని ఐద్వా రాష్ట్ర నాయకులు పి.నిర్మల, జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు విమర్శించారు. కర్నూలు నగరంలోని స్థానిక సుందరయ్య భవనంలో ఐద్వా జిల్లా జనరల్ బాడీ సమావేశం బి.పద్మ అధ్యక్షతన నిర్వహించారు. పి.నిర్మల, జిల్లా ఎన్.అలివేలు మాట్లాడుతూ 2014 ఎన్నికల ముందు నరేంద్ర మోడీ మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు, దౌర్జన్యాలు జరగకుండా అరికడుతానని హామీ ఇచ్చారని, ఎనిమిదేళ్లయినా మహిళల ఆర్థికాభివృద్ధి, సామాజిక స్థితిగతులలో మరింత దారుణంగా వెనకబాటుకు గురయ్యారన్నారు. సామాజిక అణచివేతను రూపుమాపడంలో విఫలమయ్యారన్నారు. దేశవ్యాప్తంగా మోడీ విధానాల వల్ల ఉపాధి కోల్పోయిన వారిలో ఎక్కువమంది మహిళలు ఉన్నారని తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో పెట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ఇచ్చిన వివరాల ప్రకారమే దేశవ్యాప్తంగా 2,10,682 మంది చిన్నారుల ఆచూకీ తెలియలేదన్నారు.గత ఐదేళ్లలో 12,910 మందిపై నేరాలు జరిగినట్లు తెలిపారు. మన రాష్ట్రంలో ఐదేళ్లలో 35,574 మహిళలు అదృశ్యమయ్యారు. మూడేళ్లలో 5,491 మంది చిన్నారులు అదృశ్యమయ్యారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో 2,19,816 మంది మహిళలకు ప్రధానమంత్రి మాతృ వందన యోజన (పిఎంఎంవివై) నగదు అందలేదని తెలిపారు. గర్భిణీలు పాలిచ్చే తల్లుల బ్యాంక్, పోస్ట్ ఆఫీస్ ఖాతాలో అందించే రూ.5 వేల నగదు ప్రోత్సాహకం మూడు వాయిదాలలో ఆంధ్రప్రదేశ్‌లో రెండు లక్షల 2,19,816 మందికి అందలేదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రజల పైన భారీగా గ్యాస్ పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలు పెంచడం అన్ని రకాల పన్నులను పెంచడం వల్ల ప్రజలు ఆర్థికంగా చితికిపోయారన్నారు. పౌర హక్కులు నశించిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం ఇంటి , చెత్త పన్ను వసూలు, కరెంటు బిల్లులు పెంచడం, ఆర్టీసీ బస్సు చార్జీలు పెంచడంతో ప్రజానీకం పైన మోయలేని భారంగా పడ్డాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలని తీర్మానించారు. ఈ సమావేశంలో ఓల్డ్ సిటీ అధ్యక్షులు రసీదా, జిల్లా నాయకులు పి ఎస్ సుజాత, కిరణ్మయి, నాయకులు జయలక్ష్మి, సావిత్రి, బద్రునిసా, కుమారి క్రమున్ బీ, అమీనా పర్వీన్ వెనమ్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర నాయకులు నిర్మల

యుటిఎఫ్ డైరీ ,క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న డిఇఒ వి.రంగారెడ్డి, నాయకులు సురేష్, తదితరులు

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి -కర్నూల్ కలెక్టరేట్

యుటిఎఫ్ 2023 డైరీ, క్యాలెండర్, జిఒ సంపుటాలను జిల్లా విద్యాధికారి వి.రంగారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ యుటిఎఫ్ ప్రచురిస్తున్న డైరీ, క్యాలెండర్, జిఒ పుస్తకాలు ఉపాధ్యాయులకే గాక, ఉద్యోగులు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సాధారణ పనులకు ఆసరాగా, అధికారులకు అవగాహన కల్పిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ మాట్లాడుతూ 2022 సంవత్సరంలో వచ్చిన పిఆర్‌సి విద్యారంగానికి, ఉపాధ్యాయులకు సంబందించిన అన్ని రకాల జిఒలను ఒక పుస్తకరూపంలో తయారు చేసమన్నారు. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.ఎల్లప్ప, ఎస్ఎం.జయరాజు, జిల్లా గౌరవాధ్యక్షులు మారెప్ప, సహాధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శులు నవీన్ పాటీ, వెంకటేష్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మద్దిలేటి, రాష్ట్ర కౌన్సిలర్‌యెహోషువ వివిధ మండలాలనాయకులు ప్రసాద్, వెంకటేశ్వర్లు, రంగన్న, తేజప్ప తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యకు ప్రాధాన్యత

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన హఫీజ్‌ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పాఠశాల విద్యాభివద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కషి చేస్తుందని కర్నూలు ఎమ్మెల్యే ఎంఎ హఫీజ్ ఖాన్ తెలిపారు. మంగళవారం నగరంలోని గడియారం హాస్పిటల్‌లో ఉన్న ప్రభుత్వ ఉర్దూ, ఇంగ్లీష్ మీడియం బాలురు హై స్కూల్ పాఠశాలలో 118 మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఆయన పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా విద్యార్థులకు టాబ్‌లు పంపిణీ చేసిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దేనని అన్నారు. పేద పిల్లలు అందరూ ఇంగ్లీష్ మీడియంలో చదువుకోవాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని, అందుకు అనుగుణంగా విద్యారంగంలో వినూత్న మార్పులు తెస్తానన్నారు. విద్యార్థులు జగన్ మామయ్య ఆశయాలకు అనుగుణంగా బాగా చదువుకుని రాష్ట్రానికి మంచి పేరు తేవాలన్నారు. సిఎం జగనన్న కు విద్య లో అన్నా, విద్యలో ప్రతిభ చూపేవారు అన్నా ఎంతో ఇష్టమని చెప్పారు. అందుకే విద్యా రంగానికి అధిక నిధులు కేటాయిస్తున్నారని చెప్పారు. ఆ ఆశయ సాధనకు విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. జగన్ మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా టెన్త్ విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ టెక్స్ట్ పుస్తకాలు అందజేశామన్నారు. నేషనల్ కన్స్యూమర్ డే సందర్భంగా జిల్లా వ్యాప్తంగా జరిగిన సైన్స్‌పేర్‌లో పాల్గొని మొదటిస్థానం వచ్చిన సందర్భంగా వారికి ఎమ్మెల్యే జ్ఞాపిక సర్టిఫికెట్ లు అందజేశారు. హెచ్.ఎం పుష్ప రాజ్, దాదా పీర్, షకూర్, రెహ్మాన్, రెహానాబేగం, తహీరున్నిసా పాల్గొన్నారు.

విద్యార్థినికి జ్ఞాపికను , సర్టిపికెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ సయ్యద్ సమీవుద్దీన్

ఉస్మానియా కళాశాలలో భారీ ప్లేస్మెంట్ డ్రైవ్

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్: కర్నూలు ఉస్మా నియా కళాశాలలో ప్లేస్మెంట్ సెల్ ఏర్పాటు చేసిన ప్లేస్మెంట్ డ్రైవ్ , జాబ్ మేళా మంగ ళవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ సయ్యద్ సమీవుద్దీన్ ముజామిల్ పాల్గొని మాట్లాడారు. నేటి పోటీ రంగంలో ఉద్యోగాలు రావడం కష్టమైనప్పటికీ, వ్యక్తిగత నైపుణ్యాలు ఉంటే ఉద్యోగం సంపాదించటం కష్టమేమీ కాదని అన్నారు. ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్. అన్వర్ హుస్సేన్ మాట్లాడుతూ తనిష్క్ జ్యువెలర్స్, టైటాన్ వాచెస్, ఐసిఐసిఐ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్, ఐకాన్ సొల్యూషన్స్, వనాలయా ఆర్గానిక్స్ మొదలైన సంస్థలలో వారి అర్హతలను బట్టి దాదాపు 60 మందిని ఎంపిక చేశారని తెలిపారు. 250 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారని, నమోదు చేసుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. వివిధ సంస్థల నియామక అధికారులు, కామర్స్ శాఖాధిపతి షేక్ రసూల్, ఎస్‌సిసి అధికారి ఎస్.గౌస్ పీరా, ఎపి ఎస్ఎస్‌డిసి కోఆర్డినేటర్ ఎస్.సాయితేజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఘనంగా కాటసాని రాంభూపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాప్రతినిధులు , నాయకులు , అభిమానుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే నివాసంలోవైసిపి నంద్యాల పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌సి సెల్ శివ సందేపోగు, మిత్రబందం శాలువా కప్పి గజమాల వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేయించి నాయకుని పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. కార్పొరేటర్లు ,నాయకులు.. కాశపోగు జయరాముడు, కాశపోగు సంజన్న, సాపురు మాధురి, సాపురు వీరయ్య, కార్పొరేటర్ అండ్ స్టాండింగ్ కమిటీ మెంబర్ సాన శ్రీనివాసులు ఎమ్మెల్యేను కలసి పూలమాలలు వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో కాటసాని పుట్టినరోజు వేడుకలు పలుచోట్ల నిర్వహించారు.శుభాకాంక్షలు తెలిపేందుకు ఎమ్మెల్యే నివాసానికి భారీ సంఖ్యలో అభిమానులు వచ్చారు. మేయర్ బీవై రామయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భారీ గజమాలతో సత్కరించి, కేక్ కట్ చేశారు. 35 వవార్డు కార్పొరేటర్ సాపురు మాధురి, సాపురు వీరయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పేరు మీద క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరచారు. కల్లూరు రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఇంటి ముందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే దంపతులు కార్యకర్తలు, అభిమానులకు అన్నం వడ్డించారు. కల్లూరు ఇందిరమ్మ కట్ట దగ్గర కల్లూరు ఎస్.ఎం.బాషా (పొట్టి భాష) ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను భారీ గజమాలతో సత్కరించారు. చిన్నటేకూరు సర్పంచి టి లక్ష్మన్న, ఎంపిటిసిలు నక్క సాములు, గొర్రెల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కురువ పెద్ద ఈశ్వరయ్య, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కె. నారాయణ, గ్రామ నాయకులు శ్రీరాములు, రవి వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేను పూల మాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు , నాయకులు , అభిమానుల

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ: ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రజాశక్తి 2023 క్యాలెండర్ ను ఆయన స్వగృహం వద్ద ఆవిష్కరించారు. ప్రజాశక్తి మేనేజర్ నరసింహ కర్నూల్ డివిజన్ ఇంచార్జి ఎల్లా గౌడ్, రిపోర్టర్ నీలం సత్యనారాయణ ఎమ్మెల్యే కాటసానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్పొరేటర్ నారాయణరెడ్డి, పుసులూరు రామకృష్ణారెడ్డి, చిన్నటేకూరు సర్పంచి లక్ష్మన్న, ఎంపిటిసి సభ్యులు నక్క స్వాములు, గొర్ల సంఘం జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కె. పెద్ద ఈశ్వరయ్య, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కె.నారాయణ, బోయ శ్రీరాములు రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి -సి బెళగల్

సి బెళగల్ మండలం మండలంలోనీ ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికి మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ జె.సుధాకర్ చేతుల మీదుగా ట్యాబ్‌లు పంపిణీ చేశారు. .మండలంలో ట్యాబ్‌కు అర్హత గల విద్యార్థులు 1072 కాగా ఉపాధ్యాయులకు మొత్తానికి గాను 1152 మంజూరు అయ్యాయని విద్యలో విప్లవాత్మక మార్పులకు ఈ ప్రభుత్వం పెద్దపీటవేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మరాష్ట్రానికి కార్యక్రమంలో గౌరుచరిత, పార్వతమ్మ

వైసిపి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం : టిడిపి

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్ : రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న వైసిపి ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం చెందిందని టిడిపి పాణ్యం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి ఆరోపించారు. మంగళవారం కల్లూరు మండలం సల్కపురం గ్రామంలో ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను గౌరు చరిత రెడ్డి వివరించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్ళినప్పుడు సోదర సోదరీమణులు గౌరు చరితకు ఘన స్వాగతం పలికి సమస్యలు తెలిపే దరఖాస్తులు నింపుతూ 9261292612 మిస్స్ డ్ కాల్ ద్వారా చంద్రబాబు పోరాటానికి గ్రామస్థులు మద్దతు తెలిపారు. మండల అధ్యక్షుడు రామాంజనేయులు, ,నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చంద్ర కళాధర్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ మహిళ అధ్యక్షురాలు కె. పార్వతమ్మ, మాజీ ఎంపిటిసిలు వాకిటి మాధవి, బాల వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, మండల నాయకులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిజిటల్ విద్యకు ప్రాధాన్యత

- ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే

ప్రజాశక్తి - మంత్రాలయం

విద్యా విధానంలో డిజిటల్ విద్యకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం నుంచి మంజూరైన ట్యాబ్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రతి విద్యార్థీ ప్రపంచ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దాలనే ఆకాంక్షతో డిజిటల్ విద్యను అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. అందులో భాగంగానే ట్యాబ్‌లు అందజేస్తున్నట్లు చెప్పారు. సిఐ భాస్కర్, ఎస్ఐలు వేణు గోపాల్ రాజు, కిరణ్ బాబు, వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ విశ్వనాథ్ రెడ్డి, నాయకులు రామకృష్ణారెడ్డి, జడ్‌పిటిసి మజ్జిగ గోవిందమ్మ, మాజీ జడ్‌పిటిసి రాజశేఖర్ రెడ్డి, సర్పంచి ఇందిరమ్మ, ఎంపిటిసి ఈరన్న, నాయకులు రోగప్ప, బొజ్జప్ప, రవి రెడ్డి, శ్రీనివాసులు, జగన్నాథ్, భీమిరెడ్డి, ఎంఇఒ మోహినుద్దీన్, ప్రధానోపాధ్యాయులు లతీఫ్ పాల్గొన్నారు.

కబడ్డీ విజేత గోనెగండ్ల

ప్రజాశక్తి - దేవనకొండ

బహుమతులు ప్రదానం చేస్తున్న సర్పంచి, మాజీ సర్పంచి

మండలంలోని తెర్నేకల్లు గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో గోనెగండ్ల జట్టు విజేతగా నిలిచింది. ప్యాపిలి జట్టు రన్నర్‌గా నిలిచింది. మూడు, నాలుగో స్థానంలో తెర్నేకల్ గ్రామానికి చెందిన జట్లు నిలిచాయి. గెలుపొందిన జట్లకు మంగళవారం సర్పంచి అరుణ్ కుమార్, మాజీ సర్పంచి సత్యరాజు బహుమతులు ప్రదానం చేశారు. విజేత జట్టుకు గ్రామానికి చెందిన తప్పెట నాగరాజు రూ.20,016, రన్నర్ జట్టుకు రూ.15016 గ్రామ వ్యాయామ ఉపాధ్యాయులు, మూడు, నాలుగో స్థానంలో నిలిచిన తెర్నేకల్ జట్లకు దాతలు రామచంద్ర, మహేష్ రూ,10,016, రూ.5016 అందజేశారు. కబడ్డీ టోర్నమెంట్ నిర్వాహకులు చిట్టిబాబు, చంటి, పెద్దయ్య, బాలయ్య, సంజీవ్, మహేష్, ఆనంద్, సూరజ్, రాహుల్ చౌదరి పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించకపోతే
రోడ్లను దిగ్బంధిస్తాం : ఐద్వా

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరులో నీటి సమస్యను పరిష్కరించకపోతే రోడ్లను దిగ్బంధిస్తామని ఐద్వా మండల కార్యదర్శి షేకున్‌బీ హెచ్చరించారు. మంగళవారం ఆమె మాట్లాడారు. ఎల్లార్తి రోడ్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న కాలనీలో 10 రోజులు అవుతున్నా తాగునీరు సరఫరా చేయడం లేదని తెలిపారు. ఈ కాలనీకి, ప్రభుత్వ వైద్యశాల వెనుక కాలనీకి తాగునీరు వదలకపోవడం చూస్తుంటే కాలనీ వాసుల పట్ల ఎంత నిర్లక్ష్యం వహిస్తున్నారో తెలుస్తుందన్నారు. గతంలోనూ చాలాసార్లు ఈ సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో మంత్రి ఉండి కూడా ఎందుకింత దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందని ప్రశ్నించారు. తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించకపోతే మహిళలందరూ ఏకమై రోడ్లను దిగ్బంధిస్తారని హెచ్చరించారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

గోనెగండ్ల : మండలంలోని లింగందిన్నె గ్రామం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్ చేసినట్లు గోనెగండ్ల ఎస్ఐ ఎం.తిమ్మారెడ్డి తెలిపారు. ఆయన వివరాల మేరకు... మంగళవారం మండలంలోని లింగందిన్నె గ్రామం నుంచి కోడుమూరు మండలం వర్కూరు గ్రామానికి చెందిన చిన్న వెంకన్న గారి మహేంద్ర ఎపి22 టిఎ 3967 నెంబర్ గల ట్రాక్టర్‌లో అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా
విద్యార్థులకు ఆటలపోటీలు

ప్రజాశక్తి - హోళగుంద

పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

ఈనెల 30న ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించారు. మంగళవారం మండలంలోని హెబ్బటం, మార్లమడికి గ్రామంలోని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు రంగన్న, పిఇటి చేతులమీదుగా మండల అధ్యక, కార్యదర్శులు గురుప్రసాద్, పరమేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటలపోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం రోజున మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ ఉంటుందన్నారు. అదే రోజు ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు వీరేష్, అభిషేక్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు చేపట్టండి...

- మంత్రి గుమ్మనూరుకు సూచించిన కారుమంచి గ్రామస్తులు

ప్రజాశక్తి - ఆస్పరి

సంక్షేమ పథకాలతో సరి పెట్టకుండా గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టాలని కారుమంచి గ్రామస్తుడు రవిదాస్ సూచించారు. మంగళవారం కారుమంచి గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం'ను సర్పంచి లక్ష్మీ అధ్యక్షతన నిర్వహించారు. ఎస్సీ కాలనీలో మంత్రి పర్యటిస్తుండగా తాగునీటి సమస్య, కాలువలు, సిసి రోడ్లు లేవంటూ కాలనీవాసులు ఏకరువు పెట్టారు. ప్రతి ఇంటికీ లక్షలాది రూపాయలతో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మంత్రి సమాధానం ఇచ్చారు. 'సంక్షేమ పథకాలు సరే సార్. మరి అభివృద్ధి పనుల పరిస్థితి ఏమిటి' అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలను ఇంటింటికీ తిరిగి అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ... సచివాలయానికి రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు, త్వరలోనే పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పేదల సంక్షేమం, గ్రామాలాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. అనంతరం 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేశారు. మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి, వైస్ ఎంపిపి చంద్రకళ, సర్పంచ్ హరికృష్ణ, వైసిపి కన్వీనర్ పెద్దయ్య, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటీ రాఘవేంద్ర, సింగిల్‌విండో ఛైర్మన్ కట్టెల గోవర్ధన్, సిఇఒ అశోక్, కోకన్వీనర్ పురుషోత్తం రెడ్డి, డైరెక్టర్ బీటెక్ వీరభద్ర, ఎంపిటిసి రాధాకృష్ణ, నాయకులు కౌలుట్ల, రాజన్న గౌడ్, బసవరాజు, తిమ్మప్ప, శివ, ప్రకాష్, అంజినయ్య, చెన్నప్ప పాల్గొన్నారు.

సమస్యపై మంత్రిని నిలదీస్తున్న గ్రామస్తులు

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

విద్యా వ్యవస్థలో సమూల మార్పులు

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి - విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాష్ట్రంలోని విద్యా వ్యవస్థలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సమూల మార్పులు తెచ్చారని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని మండగిరి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పిల్లల చదువే గొప్ప ఆస్తిగా భావించి నాణ్యమైన చదువులు అందించే పాఠశాలలను సరికొత్తగా రూపుదిద్దుతున్నట్లు తెలిపారు. దేశంలోనే మొట్టమొదటి సారిగా విద్యార్థులకు ట్యాబ్‌లు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని చెప్పారు. నాడు-నేడుతో పాఠశాలల్లో వంద శాతం మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిప్యూటీ డిఇఒ సుకుమార్, ఎంఇఒ శివరాములు, వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర ఛైర్మన్ డాక్టర్ మధుసూదన్, ఎంపిపి దానమ్మ, జడ్‌పిటిసి అరుణ, తహశీల్దార్ వెంకటలక్ష్మి, ఎంపిడిఒ గీతావాణి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, మండగిరి మాజీ సర్పంచి శేషిరెడ్డి, నాయకులు నరసింహామూర్తి, బడాయి పంపాపతి, సిఆర్‌పిలు హుస్సేనప్ప, మల్లికార్జున పాల్గొన్నారు.

రైతులకు ట్రాక్టర్ అందజేత : వైఎస్ఆర్ యంత్ర సేవ పథకం కింద మండలంలోని పెద్దతుంబలం గ్రామానికి చెందిన జోడు బసవేశ్వర రైతు మిత్ర గ్రూపునకు ట్రాక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కస్టమ్ హైరింగ్ సెంటర్లు, ఆర్‌బికెల్లో వ్యవసాయ యంత్రాలను తక్కువ అద్దెకే వ్యవసాయ యంత్రాలు, పరికరాలు ఇచ్చే ఏర్పాటు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గించి, మరింత మెరుగైన ఆదాయం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. మండల సలహా మండలి ఛైర్మన్ గురునాథ రెడ్డి, సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.గిరీష్, ఎఒ పి.పాపిరెడ్డి పాల్గొన్నారు.

'నాణ్యమైన విద్య లక్ష్యం'

ప్రజాశక్తి - హాలహర్వి

ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ గుమ్మనూరు నారాయణ స్వామి తెలిపారు. మంగళవారం హాలహర్వి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. విదార్థులు ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఎంపిపి నెట్టికంటమ్మ, వైస్ ఎంపిపి నాగేష్, మండల కన్వీనర్ భీమ్ చౌదరి, ఎంఇఒ ఈరన్న, ఎస్‌జిటి రామకృష్ణ, సిహెచ్‌సి గ్రూప్ ఛైర్మన్ బజారప్ప, చింతకుంట సొసైటీ ఛైర్మన్ సీనప్ప, కమిటీ ఛైర్మన్ ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, కెజిబివి పద్మ, హర్థగేరి ప్రధానోపాధ్యాయులు సలాముద్దీన్, నారాయణస్వామి, మరి సిద్ధయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లను అందజేస్తున్న నారాయణ స్వామి

దళిత శ్మశాన వాటికకు
రెండెకరాల స్థలం కేటాయించాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలోని సంతేకుడ్లూరు గ్రామంలో దళితులకు శ్మశాన వాటికకు రెండెకరాల స్థలాన్ని కేటాయించాలని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి బి.తిక్కప్ప డిమాండ్ చేశారు. మంగళవారం కెవిపిఎస్ గ్రామ అధ్యక్ష, కార్యదర్శులు పరమేష్, సిద్ధప్ప ఆధ్వర్యంలో గ్రామ సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామం ఏర్పడినప్పటి నుంచి 60 సెంట్ల స్థలంలోనే దళితులకు శ్మశాన వాటిక వాడుతున్నారని తెలిపారు. ఇప్పటికే ఆ స్థలంలో ఒకరిని పెట్టిన స్థలంలో ఇంకొకరిని పూడ్చుతున్నారని చెప్పారు. అధికారులు స్పందించి శ్మశాన వాటికకు రెండెకరాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కెవిపిఎస్ ఆధ్వర్యంలో జన సమీకరణ చేసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సిపిఎం గ్రామ సీనియర్ నాయకులు రామప్ప, కెవిపిఎస్ గ్రామ కమిటీ సభ్యులు గుండయ్య, వీరేష్, గాది, మధు, వీరేష్, రమేష్, సురేష్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

డా. పి.ఫజులూర్ రహిమాన్ ఖాన్, S/o. పి.ఖాదర్ నవాజ్ ఖాన్, వయస్సు 62 సంవత్సరాలు, H.No.87/1232, నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ, మోర్ సూపర్ మార్కెట్ దగ్గర, కర్నూలు సిటీ & జిల్లా, ఆంధ్రప్రదేశ్-518002, సర్వే నంబర్ 6 లోగల ప్లాట్ నెం.46 బి.తాండ్రపాడు గ్రామం, కర్నూలు మండలం & జిల్లా డాక్యుమెంట్ నెం.14409/2004 దీనికి ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ వైడ్ నెం.3647/1988 కర్నూలు. ఈ రిజిస్టర్ లింక్ డాక్యుమెంట్ 10-12-2022న కల్లూరు ప్రాంతంలోని రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద పోగొట్టుకుపోయాయి.ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ కు లేదా సెల్ నెంబర్ 918639247936 కు సమాచారం ఇవ్వగలరు.

ప్రజా సమస్యలను విస్మరించిన జగన్

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ - పింఛన్ల తొలగింపుపై అసంబద్ధ ప్రచారం ఆపాలి

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించిందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి విమర్శించారు. మంగళవారం పట్టణంలోని 14వ వార్డులో టిడిపి మైనార్టీ నాయకులు బందే నవాజ్ నివాసం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి రూ.3 వేల పింఛను ఇస్తామని ఎన్నికల ముందు జగన్‌మోహన్ రెడ్డి హామీఇచ్చారని తెలిపారు. అధికారంలోకి రాగానే సంవత్సరానికి రూ.250 పెంచుతూ, ఇంటికి ఒకే పింఛను అని కొత్త పథకాన్ని తెచ్చారని పేర్కొన్నారు. జనవరి కానుక అని చెప్పి రూ.250 పింఛను పెంచుతున్నట్లు చెప్పి పట్టణంలో సుమారు 997 మంది లబ్ధిదారులకు పింఛను కోత పెట్టి వారికి కడుపుకోత మిగిల్చిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందని మండిపడ్డారు. నియోజకవర్గంలో, రాష్ట్రంలో తొలగించిన పింఛన్లను వెంటనే లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. టిడిపి నాయకులు సుందర్ రాజు, రంగస్వామి స్వామి గౌడ్, దయా సాగర్, రామ్ దాస్ గౌడ్, నియోజకవర్గ మైనార్టీ కార్యదర్శి తురేగల్ నజీర్ అహ్మద్, కలీముల్లా, కొండయ్య చౌదరి, దాదా సాహెబ్, బందే నవాజ్, హుస్సేన్ సాబ్ పాల్గొన్నారు.

14వ వార్డులో 'ఇదేం ఖర్మ' : పట్టణంలోని 14వ వార్డులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యను తెలుసుకున్నారు. పింఛన్ల తొలగింపుపై వృద్ధులు, వికలాంగుల నుంచి ఫిర్యాదు అందింది. అలాగే చెత్త, ఇంటి పన్ను పెంపు, విద్యుత్ చార్జీల భారంపై ఫిర్యాదు చేశారు. మురుగు కాలువల తొలగింపు రెగ్యులర్‌గా చేయడం లేదని తెలిపారు.

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీవీ

హైకోర్టు ఆదేశాలను కూడా ధిక్కరిస్తారా

- దేశాయి నెట్‌వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్

వినతిపత్రం, హైకోర్టు ఆదేశాల పత్రాలను అందిస్తున్న గురురాజ్ దేశాయ్

ప్రజాశక్తి - నందవరం

హైకోర్టు ఆదేశాలను కూడా విద్యుత్ శాఖ అధికారులు ధిక్కరిస్తున్నారని దేశాయి నెట్‌వర్క్ అధినేత గురురాజ్ రావు దేశాయ్ తెలిపారు. మంగళవారం ఎమ్మిగనూరు ఎడిఎ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు. అనంతరం పోల్ ట్యాక్స్ కట్టమని నోటీసులు పంపించిన ఎమ్మిగనూరు ఇఆర్ఒ అసిస్టెంట్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారికి వినతిపత్రం, హైకోర్టు ఆదేశాల కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నో ఏళ్ల నుంచి స్వయం ఉపాధి పొందుతూ ప్రేక్షకులకు తక్కువ ధరలోనే వినోదాన్ని పంచుతున్న కేబుల్ ఆపరేటర్ల మనుగడకు గుదిబండలా మారిన పోల్ ట్యాక్స్‌ను రద్దు చేయాలని కోరారు. గతంలోనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర సమయంలో పోల్ ట్యాక్స్‌ను రద్దు చేస్తానని హామీఇచ్చారని చెప్పారు. గత కొన్ని నెలల క్రితం పోల్ ట్యాక్స్‌ను రద్దు చేస్తామని చెప్పి తన మాటను నిలబెట్టుకున్నారన్నారు. కేబుల్ టీవీ సంఘాలు హై కోర్టు ద్వారా పోల్ ట్యాక్స్ కట్టించుకోవద్దని ఆదేశాలు కూడా జారీ చేసిందన్నారు. ఎమ్మిగనూరు విద్యుత్ అధికారులు హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాలు లేకుండా నియోజకవర్గం కేబుల్ ఆపరేటర్లందరికీ నోటీసులు జారీ చేశారని చెప్పారు. పోల్ ట్యాక్స్ కట్టాలని, లేకపోతే సర్వీసుల విద్యుత్ కనెక్షన్లను తొలగిస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. ఇలాగే కొనసాగితే జిల్లావ్యాప్తంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవడానికి ప్రయివేట్ కేసులు కూడా వేస్తామని తెలిపారు.

పెండింగ్ సమస్యలపై దృష్టి

- మేనేజర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మంత్రాలయం

సాధారణ కార్యాలయ పనులతో పాటు, భూములు, లీజు సెక్షన్ సంబంధిత పెండింగ్ సమస్యలపై దృష్టి సారిస్తామని శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె.శ్రీనివాసరావు తెలిపారు. శ్రీమఠం పరిపాలన విభాగంలో తన విధులు నిర్వహిస్తూనే ఇతర శాఖల పనితీరును వేగవంతం చేయాలని సంకల్పించారు. మంగళవారం గో సంరక్షణ శాలలో ఆయన క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేశారు. గోశాలలో గోవుల సంరక్షణ, పశుగ్రాసం, పరిశుభ్రత, సిబ్బంది నిర్వహణ పని తీరును సూపరింటెండెంట్ రాఘవేంద్ర దేశాయ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి సోమవారం గురుకులంలో, మంగళవారం క్యాంపు కార్యాలయం ఉంటుందని తెలిపారు. సాధారణ కార్యాలయ పనులతో పాటు, భూములు, లీజు సెక్షన్ సంబంధిత పెండింగ్ సమస్యలపై దృష్టి సారిస్తామన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతోందని చెప్పారు. గో సంరక్షణ శాల, గురుకుల అభివృద్ధి కార్యకలాపాలకు సంబంధించిన వివిధ అంశాలను కూడా పర్యవేక్షిస్తామని, శ్రీమఠం అభివృద్ధికి ప్రతి శాఖల అధికారులు సహకరించాలని కోరారు. శ్రీమఠం ఎఎఒ మాధవశెట్టి పాల్గొన్నారు.

వసతి గృహానికి విరాళం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలోని నిరాశ్రయుల వసతి గృహానికి వేణు విద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎడ్యుమీట-ది-ఐ-స్కూల్ కరస్పాండెంట్ యుయు.నరేంద్రబాబు విరాళం అందజేశారు. మంగళవారం క్రిస్మస్ వారోత్సవాల్లో భాగంగా నరేంద్రబాబు, తల్లిదండ్రులు యుఎం.రాజేష్, ఎం.అయూబ్, ఎన్‌సి.వెంకటేష్, వై.కుబేర్ రెడ్డిలు కలిసి నిత్యావసర సరుకులు, కుర్చీలు, ఉలన్ బెడ్ షీట్లు, బట్టలు, పండ్లు అందజేశారు.

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని గాజులదిన్నె గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా బీవీ స్మారక కబడ్డీ పోటీలు ముగియడంతో విజేతలకు మంగళవారం బహుమతులు ప్రదానం చేశారు. మొదటి స్థానంలో నిలిచిన మనోజ్ జట్టుకు రూ.5,116, రెండో స్థానంలో నిలిచిన రజాక్ జట్టుకు రూ.3,116 నగదును టిడిపి సీనియర్ నాయకులు గాజులదిన్నె హనుమంతు, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య నాయుడు, మాజీ సర్పంచులు సంజన్న, యాకోబు అందజేశారు.

టిడిపిలో రాజకీయ పరిస్థితులను సరిదిద్దాలి

- లోకేష్‌ను కోరిన మన్సూర్ అహ్మద్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని నియోజక వర్గంపై ప్రత్యేక దృష్టి సారించి టిడిపికి మంచి అభ్యర్థిని ప్రకటిస్తే గెలవడం ఖాయమని టిడిపి యువ నాయకులు, దూదేకుల సంఘం పట్టణ అధ్యక్షులు మన్సూర్ అహ్మద్ తెలిపారు. మంగళవారం ఆయన హైదరాబాదులో టిడిపి యువ నాయకులు, మాజీ మంత్రి లోకేష్‌ను కలిశారు. ఆదోనిలో నెలకొన్న సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆదోని టిడిపిలో గ్రూపు పోరుతో కార్యకర్తలు బాధపడుతున్నారని, తల్లి లాంటి పార్టీలో చీలిక రావడంతో కార్యకర్తలు ఆందోళన చెందుతున్నా రని తెలిపారు. అధిష్టానం నిర్ణయించిన అభ్యర్థిని గెలిపించుకోవడం తమ బాధ్యత అని, ఆదోనిలో సమస్యను జిల్లా, రాష్ట్ర నాయకులతో చర్చించి వెంటనే పరిష్కరించాలని కోరారు. నియోజకవర్గంలో కార్యకర్తలు, ప్రజలు కొత్త వారు రావాలని కోరుకుంటు న్నారని తెలిపారు. ఎంత త్వరగా అభ్యర్థిని ప్రకటిస్తే ప్రజల్లో, కార్యకర్తల్లో, యువతలో ఉత్సాహాన్ని నింపి ఆదోనిలో టిడిపి జెండా ఎగురవేస్తామని వివరించారు. అంతకుముందు లోకేష్ చేతుల మీదుగా దూదేకుల సంఘం డైరీని ఆవిష్కరించారు. సమస్యలు విని స్పందించిన లోకేష్... ఆదోనిలో నెలకొన్న సమస్యను పరిష్కరించి అభ్యర్థిని ప్రకటిస్తామని చెప్పారు.

బార్ అసోసియేషన్ క్యాలెండర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్‌లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ 2023 క్యాలెండర్లు, డైరీలను జనరల్ సెక్రటరీ ఎస్.ఏసోబు ఆవిష్కరించారు. మంగళవారం ఎమ్మిగనూరు బార్ అసోసియేషన్ సభ్యులకు ఐఎఎల్ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎపి బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్ కుమార్ నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు అందజేస్తూ సందేశం పంపించారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి.జగన్నాథ్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు కె.లక్ష్మీనారాయణ రెడ్డి పి.సుందర్‌రాజు, జి.గురు ప్రసాద్, ఎస్.ఆనంద్, ఓ.నారాయణ, ఎన్.సుధాకర్, పి.రషీద్ పాల్గొన్నారు.

'ఉపాధి'ని పటిష్టంగా అమలు చేయాలి : వ్యకాస

ప్రజాశక్తి - ఆస్పరి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు వీరశేఖర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పి.హనుమంతు డిమాండ్ చేశారు. మంగళవారం సుందరయ్య భవనంలో వ్యకాస 5వ మండల మహాసభ నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. జనవరి 6, 7న కోడుమూరులో వ్యకాస జిల్లా మహాసభలు జరగనున్నాయని తెలిపారు. మహాసభలకు మండలంలోని ఉపాధి కూలీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. వ్యకాస మండల అధ్యక్ష, కార్యదర్శులుగా చాపల మహానంది, బాలకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు నరసింహులు, రామాంజనేయులు, సల్మాన్, శీనప్ప, దస్తగిరి, రాము పాల్గొన్నారు.

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జిల్లా జడ్జి (ఫామిలీ) కోర్టులో

F.C.O.S NO. 7/ 2021

S. హబీబుల్లా ... వాది

Vs

శ్రీమతి రేష్మా ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

శ్రీమతి రేష్మా భర్త S. హబీబుల్లా R/o ఫ్లాట్ నెం. 303, విశ్వసాయి అపార్ట్‌మెంట్, నంద్యాల చెక్ పోస్టు దగ్గర, కర్నూలు.

పై నంబరు F.C.O.S లో 1. రెస్టోరేషన్ ఆఫ్ కాంజువల్ రైట్స్ కొరకు మరియు ప్రతివాది వాదితో కలువమని కోరుతూ దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 6-1-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వేలం : 6-1-2023

F. జావేద్ ఇమ్రాన్,
వాది పరం న్యాయవాది
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S NO. 772/ 2021

B. వరలక్ష్మి ... వాది

Vs

రాయపు జయ నందిని వగైరా ... ప్రతివాదులు

1,3 ప్రతివాదులకు దావా సమన్లు

1. రాయపు జయ నందిని తండ్రి రాయపు భగవాన్ రెడ్డి, ఇంటి నెం. 1-80, రెడ్డి వీధి, పాతకోట గ్రామం, పగిడ్యాల (మం), కర్నూలు జిల్లా.
3. B. వరలక్ష్మి తండ్రి తవార్య నాయక్, ఇంటి నెం. 87/ 24/2, శ్రీలక్ష్మి నగర్, కల్లూరు, కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో వాది 1. డిక్లరేషన్ మరియు టైటిల్ వాది యొక్క ప్లెయింట్ షెడ్యూలు ఆస్తిలో G.P.A 07-03-2019. S.R.O. కల్లూరు రిజిస్టర్ సేల్ డీడ్ తేది.18-03-2019 S.R.O. కల్లూరు చెల్లనివని వాటిలో వాదికి సంబందం లేదని 2.కాన్సిక్యూషనల్ పర్మినెంట్ ఇంజక్షన్ షెడ్యూలు ఆస్తిలో ప్రతివాదులు గాని వారి తరపున ఎవరైనా గానీ ప్రవేశించకుండా వాది యొక్క స్వాధీనమును మరియు వాదికి అశాంతి కలిగించకుండా 3. కల్లూరు సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ 07-03-2019 వ తేది. జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని మరియు 18-03-2019 న జరిగిన రిజిస్టరు దస్తావేజును సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు పుస్తకలలో జరిగిన ఎండార్స్‌మెంట్స్‌ను రద్దు చేయమని మరియు కోర్టు ఖర్చులు కొరకు దావా దాఖలు చేసినది. ఇందులో 1,3, ప్రతివాదులైన అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 5-1-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు : కర్నూలు జిల్లా కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కల్లూరు గ్రామం సర్వే నెం. 659/1, శాంత నగర్, ప్లాటు నెం.93,
తూర్పు- ప్లాటు నెం.94, పడమర - ప్లాటు నెం.92,ఉత్తరం. 33 అడుగుల రోడ్డు, దక్షణం.- ప్లాటు నెం.104.
తూర్పు- పడమర. 40 అడుగులు, లేదా 12.1920 మీటర్లు,
ఉత్తరం-దక్షిణం. 60 అడుగులు, లేదా 18.2880 మీటర్లు,
మొత్తం వస్తీరణం. 2400 చ.అడుగులు లేదా 266.66 చ.గజాలు.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వేలం : 5-1-2023

పోకల. శ్రీనివాసులు
వాది పరం న్యాయవాది
కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A. NO. 164/2021 in O.S NO. 772/ 2021

B. వరలక్ష్మి ... వాది/ అర్జీదారు

Vs

రాయపు జయ నందిని వగైరా ... ప్రతివాదులు/ రెస్పాండెంట్లు

1,3 రెస్పాండెంట్లకు (ప్రతివాదులు) నోటీసులు

1. రాయపు జయ నందిని తండ్రి రాయపు భగవాన్ రెడ్డి, ఇంటి నెం. 1-80, రెడ్డి వీధి, పాతకోట గ్రామం, పగిడ్యాల (మం), కర్నూలు జిల్లా.
3. B. వరలక్ష్మి తండ్రి తవార్య నాయక్, ఇంటి నెం. 87/ 24/2, శ్రీలక్ష్మి నగర్, కల్లూరు, కర్నూలు జిల్లా.

పై నంబరు దావాలో వాది ప్రతివాదులపైన 1. డిక్లరేషన్ మరియు టైటిల్ వాది యొక్క ప్లెయింట్ షెడ్యూలు ఆస్తిలో 1వ ప్రతివాది గానీ వారి తరుపున మనుష్యులు గానీ ప్రవేశించకుండా వాది యొక్క అనుభవమునకు భంగం వాటిల్లకుండా ఉత్తర్వు కోరి యాడ్ ఇంటరిమ్ ఇంజక్షన్ అర్జీ దాఖలు చేసినది. ఇందులో 1వ రెస్పాండెంట్లు (ప్రతివాది) అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 5-1-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు : కర్నూలు జిల్లా కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కల్లూరు గ్రామం సర్వే నెం. 659/1, శాంత నగర్, ప్లాటు నెం.93,
తూర్పు- ప్లాటు నెం.94, పడమర - ప్లాటు నెం.92, ఉత్తరం. 33 అడుగుల రోడ్డు, దక్షణం.- ప్లాటు నెం.104.
తూర్పు- పడమర. 40 అడుగులు, లేదా 12.1920 మీటర్లు,
ఉత్తరం-దక్షిణం. 60 అడుగులు, లేదా 18.2880 మీటర్లు,
మొత్తం వస్తీరణం. 2400 చ.అడుగులు లేదా 266.66 చ.గజాలు.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వేలం : 5-1-2023

పోకల. శ్రీనివాసులు
వాది/ అర్జీదారు పరం న్యాయవాది
కర్నూలు.

CHANGE OF NAME

By this deed I, the undersinged **SHAIK JAVEED HUSSAIN** (NEW NAME), Previsouly called **S SHAIK HUSSAIN JAVEED** (OLD NAME), S/o. SHAIK HUSSAIN SAHEB, resident of H.No. 44-71/B6, Roza Street, Lane-5, Prakash Nagar, Kurnool. Kurnool District, Andhra Pradesh.

మహారాజ శ్రీ కర్నూలు నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S NO. 1189/ 2021

M. ప్రవీణ్ కుమార్ ... వాది

Vs

నేసే. నాగరాజు వగైరా ... ప్రతివాదులు

3వ ప్రతివాదికి దావా సమన్లు

3. తెలుగు. నరసింహులు తండ్రి పేరు తెలియదు, యన్.టి.ఆర్ బిల్డింగ్స్ వీకర్ సెక్షన్ కాలని, కర్నూలు.

పై నంబరు దావాలో వాది దావా షెడ్యూలు ఆస్తిపైన పర్మినెంట్ ఇంజక్షన్ ఉత్తర్వు కోరి మరియు వాది యొక్క హక్కును నిర్ధారించమని మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని దావా దాఖలు చేసినాడు. ఇందులో 3వ ప్రతివాది అయిన నీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 4-1-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు : కర్నూలు జిల్లా కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కల్లూరు (మం), వీకర్ సెక్షన్ కాలని, సర్వే నెం. 342/2, ప్లాటు నెం.342-A,
తూర్పు - పడమర : 40 అడుగులు, ఉత్తర- దక్షిణం : 20 అడుగులు.
తూర్పు.రోడ్డు, పడమర.రోడ్డు, ఉత్తరం. ప్లాటు నెం.342 B.వరలక్షి, దక్షిణం.ప్లాటు నెం.342G.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వేలం : 4-1-2023

R. ఆనంద రావు

మహారాజ శ్రీ కర్నూలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S NO. 571/ 2015

C.M.D యాకూబ్ ... వాది

Vs

S. షాకీర్ బాషా పోతివారసులు
S. ముబీనా వగైరా ... ప్రతివాదులు

2,5,6 ప్రతివాదులకు దావా సమన్లు

2. S. ముబీనా భర్త షాకీర్ బాషా
5. అబ్రా తండ్రి షాకీర్ బాషా
6. అఫ్రా తండ్రి షాకీర్ బాషా అందరు ఇంటి నెం. 22/ 81, సొగమండి, కర్నూలు.

పై నంబరు దావాలో వాది ప్రతివాదుల పైన ప్లేయింట్ షెడ్యూలు ఆస్తిలో వాది హక్కుదారుడని వాది యొక్క స్వాధీనాన్ని ఖాయపరచమని 2. షెడ్యూలు ఆస్తిలో ప్రతివాదులు గాని వారి తరపున మనుషులు గానీ దావా తీర్మానం అయ్యేంతవరకు ప్రవేశించకుండా కాన్సిక్యూషనల్ పర్మినెంట్ ఇంజక్షన్ ఉత్తర్వు కోరుతూ 3. 30-10-1985 వ తేదిన ప్రతివాది లేట్ S. షాకీర్ బాషా పేర వ్రాయించి ఇచ్చిన రిజిస్టర్ దస్తావేజు రద్దు చేయమని మరియు దావా ఖర్చులు ఇప్పించమని కోరుతూ దావా దాఖలు చేసినాడు. ఇందులో 2,5,6 ప్రతివాదులైన అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 2-1-2023 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు : కర్నూలు జిల్లా కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, మునగల పాడు గ్రామం సర్వే నెం. 25, ప్రస్తుత సర్వే నెం. 25/ 1B,
తూర్పు - హమీద్‌బీ భూమి పడమర - వాగు,
ఉత్తర - అబ్దుల్ రజాక్ భూమి
దక్షిణం : కె.సి.కెనాల్, ఈ లోనైన యక. 2.00 సెంట్లు

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వేలం : 2-1-2023

గౌతం కోటి
వాది పరం న్యాయవాది,
కర్నూలు.

మహారాజ శ్రీ రెండవ అదనపు జిల్లా కోర్టు కర్నూలు, ఆట్ ఆదోని

Guardian O. P.No.28/2022.

Between:

జయమ్మ W/o Late కురువ లక్ష్మన్న వయస్సు: 45 సం॥ R/o ఇంటినెం. 21/217. దివాకర్‌రెడ్డి నగర్, ఆదోని – 518301, కర్నూలు జిల్లా.

...పిటీషనర్

V/s

To Whoms Soever it may concern (NIL).

...రెస్పాండెంట్

జనరల్ నోటీసు టూ పబ్లిక్:

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా పై తెలిపిన పిటీషనర్ అయిన కురువ జయమ్మ, ఈమె భర్తగారైన Late కురువ లక్ష్మన్న ఇంటినెం. 21/217, దివాకర్ రెడ్డి నగర్ ఆదోని కాపురస్తులు ... వీరి భర్త కురువ లక్ష్మన్న అనారోగ్యముతో తేది 29-08-2021 మరణించినారు. పిటీషనర్ భర్తకు తేది: 05-08-2003 దస్తావేజు నెంబరు 2601/2003 రూ.31,500/- రూపాయలకు V. రవి S/o V.మారుతి గార్ల నుండి కొన్నారు ... కురువ రవితేజ మరియు ఒక కుమార్తె కురువ ఇంద్రాణి వీరు మైనరులు మరియు చదువుకుంటున్నారు ... 07.04.2022 జె. పాండురంగడు S/o B.ఈరన్న ... కోర్టువారి అనుమతి కొరకు ఈ పిటీషన్ దాఖలు చేయడమైనది.

కావున ఎవ్వరికైన ఏమైనా అభ్యంతరములు ఉన్నచో ఈ తేది. 30-12-2022 ఉదయం 10.30 గంటలకు కోర్టు ముందు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరై అక్షేపణలు తెలుపవలెను. ఎవ్వరు హాజరు కాని యెడల పై కోర్టు వారు కేసును పిటీషన్ పరముగా తీర్మానం చేయబడును.

SCHEDULE

House Plot bearing No 58A towards eastern portion situated in Sy.No.475/A2, 475/E of Mandigiri Village, ap- proved in LP.No. 123/79 this revises LP.No.112/78 situated within the limits of Mandigiri Gram Panchayat limits and the Registration District of Kurnool and Sub Registration District of Adoni and bounded as follows.

Boundaries:-
East: Plot No:59A
West: Remaining portion of same plot
North: 40 feet wide colony road
Measurement
South: Plot No. 58
East to West 25 feet
North to South: 50 feet
Total Extent is 138.88 Sq Yards

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది.30-12-2022

D. Chandraiah
పిటీషనర్ తరుపు న్యాయవాది,
ఆదోని

థెరిసమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న సిఎం

మంత్రి సురేష్ కుటుంబానికి సిఎం పరామర్శ

ప్రజాశక్తి- యర్రగొండపాలెం (ప్రకాశం)

రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను, ఆయన కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరామర్శించారు. మంత్రి సురేష్ తల్లి థెరిసమ్మ అనారోగ్యంతో సోమవారం మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రకాశం జిల్లా యర్రగొండపాలెంలోని మంత్రి సురేష్ నివాసానికి ముఖ్యమంత్రి మంగళవారం వచ్చారు. థెరిసమ్మ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ధైర్యంగా ఉండాలని సురేష్ కుటుంబసభ్యులను సిఎం ఓదార్చారు. సురేష్‌ను పరామర్శించిన వారిలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున, జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్లమెంట్ సభ్యులు బీద మస్తాన్‌రావు, బాపట్ల ఎంపి నందిగం సురేష్ ఉన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

- పిసిసి అధ్యక్షులు రుద్రరాజు

ప్రజాశక్తి-విజయనగరం కోట

కాంగ్రెస్‌పార్టీని సంస్థాగతంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. విజయనగరంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. పార్టీ నాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు అన్ని రాష్ట్రాల్లోనూ విశేష స్పందన వస్తోందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్‌ఎస్‌ఎస్‌తో కలిపి కులాలు, మతాలు, వివిధ తరగతుల ప్రజల మధ్య విభజించు- పాలించు అనే సూత్రాన్ని అమలు చేస్తూ దేశ సంపదను అమ్మేస్తోందని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసేందుకు మోడీ కంకణం కట్టుకున్నారని ధ్వజమెత్తారు. బిజెపి, జగన్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. బిజెపికి చంద్రబాబు, జగన్, పవన్ కొమ్ము కాస్తున్నారని దుయ్యబట్టారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుపరం చేయడం దుర్మార్గమన్నారు. జిల్లాలో జ్యూట్ పరిశ్రమలు మూతపడి 23 వేల మంది కార్మికులు రోడ్డునపడ్డారని, వారిని రాష్ట్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని తెలిపారు. 1.60 లక్షల పింఛన్లను వేర్వేరు కారణాలతో తొలగించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంద న్నారు. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తే వాటికి గిట్టుబాటు ధర ఇవ్వకుండా, సకాలంలో కొనుగోలు చేయకుండా అన్నదాతలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. 2024లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తొలి సంతకం ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపైనే అని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి మైనార్టీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని సిడబ్ల్యుసి నిర్ణయం చేసిందన్నారు.కార్యక్రమంలో ఎఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్, వర్కింగ్ ప్రెసిడెంట్ మస్తాన్ వలి, నియోజకవర్గాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు నూతన గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ మండల పరిధిలోని చిన్నహుల్తి నూతన గ్రామ సచివాలయాన్ని పత్తి కొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి బుధవారం ప్రారంభిస్తున్నట్లు పత్తికొండ వైసిపి మండల కన్వీనర్ కారం నాగరాజు తెలిపారు. మండల కన్వీనర్ కారంనాగరాజు విలేకరులతో మాట్లాడారు. నూతన గ్రామ సచివాలయం ప్రారంభించి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైసిపి నాయకులు కార్యకర్తలు వాలంటీర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టిడిపి నేత నాగ మద్దిలేటి మృతి

నివాళులర్పించిన గౌరు వెంకటరెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

కల్లూరు మండలం తడకనపల్లే గ్రామ టిడిపి నాయకుడు నాగ మద్దిలేటి అనారోగ్యంతో మంగళవారం మరణించారు. సమాచారం తెలుసుకున్న టిడిపి నంద్యాల అధ్యక్షులు గౌరవ్ వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు రామాంజనేయులు గ్రామ సర్పంచి సహారాబీ మృతుని ఇంటికి వెళ్లి అతని భౌతికాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగమద్దిలేటి కుటుంబసభ్యులను పరమామర్శించారు. ఆయన లేని లోటు తీరనిదని ఆవేదన వ్యక్తం చేవారు. ఈ కార్యక్రమం లో నాయకులు వామసముద్రం కోటి, షఫీ పాల్గొన్నారు.

మద్దిలేటి భౌతికకాయాన్ని సందర్శించిన టిడిపి నేత గౌరు వెంకటరెడ్డి , తదితరులు

అంతా రహస్యమే!

- నలుగురు కార్మికుల మృతిపై సమాచారం ఇవ్వని 'లారస్' యాజమాన్యం
- మీడియా ద్వారా తెలుసుకొని కెజిహెచ్‌కు చేరుకున్న మృతుల కుటుంబసభ్యులు
- సిఐటియు ఆందోళనతో కాంట్రాక్టు కార్మికుల కుటుంబాలకూ పరిహారం ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకారం

ప్రజాశక్తి- అనకాపల్లి ప్రతినిధి

పరవాడ ఫార్మా సిటీలోని లారస్ ల్యాబ్‌లో సోమవారం జరిగిన ప్రమాదంపై యాజమాన్యం తీరు తీవ్ర విమర్శలకు తావిచ్చింది. మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ప్రమాదం జరిగినా యాజమాన్యం నుంచి తమకెటువంటి సమాచారమూ రాలేదని మృతుల కుటుంబ సభ్యులు వాపోయారు. మూడో యూనిట్‌లో జరిగిన ఈ ప్రమాదంలో పోల్చుకోలేని స్థితిలో మృతదేహాలు ఉన్నాయి. యాజమాన్యం మాత్రం గాయపడిన ఐదుగురూ ఐసియులో చికిత్స పొందుతున్నట్లు ముందు ప్రచారం చేసింది. నలుగురి మృతదేహాలను విశాఖ కెజిహెచ్‌కు తీసుకొస్తున్న విషయం దాచిపెట్టింది. ప్రమాద ఘటనపై కార్మికుల్లో వ్యక్తమైన ఆందోళన తీవ్రతను తగ్గించేందుకు ఎవరికీ ఏమీకాలేదని చెప్పడానికి తీవ్ర ప్రయత్నాలు చేసింది. కార్మికుల మృతదేహాలను నాలుగు గంటల తర్వాత పోస్టుమార్టానికి తరలించింది. దీనిపై మృతుల కుటుంబసభ్యులకుగానీ, తోటి కార్మికులకుగానీ యాజమాన్యం ఎటువంటి సమాచారమూ ఇవ్వలేదు. మీడియా ద్వారా విషయం తెలుసుకున్న మృతుల కుటుంబ సభ్యులు మంగళవారం ఉదయం విశాఖ కెజిహెచ్‌లోని పోస్టుమార్టం గది వద్దకు చేరుకున్నారు. ఈ ప్రమాదంపై మాట్లాడ్డానికి యాజమాన్య ప్రతినిధులు నిరాకరించారు.

బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చాల్సిన యాజమాన్య ప్రతినిధులు, అత్యంత నాటకీయంగా వ్యవహరించారు. వీలైనంత తొందరగా పోస్టుమార్టం పూర్తి చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించడానికి ప్రయత్నించారు. తమకు అనుకూలంగా మాట్లాడే వ్యక్తులను, పెద్దలుగా చలామణి అవుతున్న కొందరిని వెంటబెట్టుకొచ్చి బాధిత కుటుంబాలతో వేర్వేరుగా పరిహారంపై యాజమాన్యం మంతనాలు నడిపింది. బాధిత కుటుంబాలందరినీ కలవనీయకుండా విడివిడిగా వారిని దూరంగా తీసుకెళ్లి పరిహారం విషయం మాట్లాడింది. మృతి చెందిన నలుగురు కార్మికుల్లో ఇద్దరు పర్మినెంట్ కార్మికులు, ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులు ఉన్నారు. పర్మినెంట్ కార్మికుల కుటుంబానికి రూ.70 లక్షల చొప్పున చెల్లించడానికి ముందుకొచ్చిన యాజమాన్యం, కాంట్రాక్ట్ కార్మిక కుటుంబాలను పట్టించుకోలేదు. బాధిత కుటుంబాలను పరామర్శించడానికి వచ్చిన విశాఖపట్నం జిల్లా సిఐటియు కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్, అనకాపల్లి జిల్లా సిఐటియు కోశాధికారి వివి.శ్రీనివాసరావు, ఫార్మాసిటీ

ఖమ్మం జిల్లా వేంసూరు మండలం కందుకూరుకు చెందిన మృతుడు బి రాంబాబు భార్య, ఎనిమిదేళ్ల కుమారుడు, కెజిహెచ్ వద్ద ఆందోళన చేస్తున్న సిఐటియు నాయకులు

స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, జి.అప్పలరాజు తదితరులు బాధిత కుటుంబాలతో కలిసి ఆందోళన చేపట్టారు.

పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులన్న తేడా లేకుండా మృతుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో, పర్మినెంట్ కార్మికులకు రూ.70 లక్షలు, కాంట్రాక్ట్ కార్మిక కుటుంబాలకు రూ.42 లక్షలు చొప్పున పరిహారం చెల్లించడానికి యాజమాన్య ప్రతినిధులు లిఖితపూర్వకంగా అంగీకరించారు. అర్హతను బట్టి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వడానికి యాజమాన్యం ఒప్పుకుందని గనిశెట్టి సత్యనారాయణ తెలిపారు.

మేమెలా బతకాలి?

ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న వేర్వేరు కుటుంబాలకు చెందిన నలుగురు కార్మికులు చనిపోవడంతో ఆ కుటుంబాలన్నీ తామెలా బతకాలంటూ పోస్టుమార్టం గది వద్ద రోదించాయి. ఖమ్మం జిల్లా వేంసూరు మండలం కందుకూరుకు చెందిన బి.రాంబాబు (32)కు ఎనిమిదేళ్ల అబ్బాయి ఉన్నాడు. గుంటూరుకు చెందిన తలసిల రాజేష్‌బాబు (36) ఆ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్నారు. అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం చౌడవాడకు చెందిన రాపేటి రామకృష్ణకు సత్యవతితో ఆరు నెలల క్రితమే వివాహమైంది. ఇదే జిల్లా చోడవరం మండలం బెన్నవోలుకు చెందిన మజ్జి వెంకటరావు భార్య దేవి నాలుగు నెలల గర్భిణి. ఈ పేద కుటుంబాలన్నీ లారస్ యాజమాన్యం తమ కుటుంబ పెద్ద దిక్కును పొట్టన పెట్టుకుందని వాపోయాయి.

క్రిమినల్ కేసు నమోదు చేయాలి : సిఐటియు

నలుగురు కార్మికుల మృతికి కారణమైన లారస్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిఐటియు విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ డిమాండ్ చేశారు. ఫార్మా కంపెనీలో ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. సేఫ్టీ ఆడిట్ నిర్వహించి కార్మికుల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు.

తిరుమలలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి - తిరుమల

వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఉదయం ఆరు నుంచి 11 గంటల వరకూ ఆలయ శుద్ధి జరిగింది. అనంతరం సర్వదర్శనానికి అనుమతించారు. వచ్చే నెల రెండో తేదీన వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని తిరుమంజనం కార్యక్రమాన్ని టిటిడి నిర్వహించింది. ఏడాదిలో నాలుగుసార్లు ఆలయ శుద్ధి చేపట్టడం ఆనవాయితీ వస్తోందని ఇఒ అనిల్ కుమార్ సింఘాల్ తెలిపారు. తిరుపతిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తొమ్మిది కౌంటర్లలో జనవరి రెండు నుంచి 11 వరకు వైకుంఠ ద్వార దర్శన టికెట్లు జారీ చేయనున్నట్లు తెలిపారు. రోజుకు 50వేల టికెట్ల చొప్పున సర్వదర్శనం టైం స్లాట్ టికెట్లు అందుబాటులో ఉంటాయన్నారు. ఐదు లక్షల టికెట్లు పూర్తయ్యే వరకు జారీ కొనసాగుతుందని తెలిపారు.

సిఐటియు నంద్యాల జిల్లా ద్వితీయ మహాసభలో పాటపాడుతున్న పిఎన్‌ఎం నాయకులు సుబ్బారాయుడు , తదితరులు

హరీష్ బాబు జన్మదినం సందర్భంగా రక్తదానం చేస్తున్న అభిమానులు

ఘనంగా కగ్గోలు హరీష్‌బాబు జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- కర్నూలు అగ్రికల్చర్

బిజెపి రాష్ట్ర కార్యదర్శి సీనియర్ నాయకులు కగ్గోలు హరీష్ బాబు 50వ జన్మదిన వేడుకలు కర్నూలు నగరంలో ఘనంగా నిర్వహించారు.ఆయన జన్మదిన వేడుకల్లో భాగంగా ధర్నాచౌక్ లో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ రక్తదాన శిబిరంలో 96 మంది రక్తదానం చేశారని బిజెపి నాయకులు వెంకటేష్ అన్నారు.ఆ శిబిరం లోనే హరీష్ బాబు తో అభిమానులు బిజెపి నాయకులు కేక్ కట్టింగ్ చేయించి శాలువలు ,పూలబొకేలతో సన్మానించారు. ఈ సందర్భంగా కగ్గోలు హరీష్ బాబు మాట్లాడుతూ నాపై ఇంతమంది ప్రేమాభిమానాలు చూపించి ఆదరించారని అందరి ఆదరణ ఎప్పటికి ఇలాగే ఉండాలని అందుకు అనుగుణంగా తాను పని చేసి అందరికి తనవంతు సహాయ సహకారాలు చేస్తానని తెలిపారు.ఈ జన్మదిన వేడుకలు నగరం లోని పాతబస్టాండ్,బండిమెట్ట, సుబేదార్ విధి, రంగారెడ్డి గెట్,వన్ టౌన్ తదితర ప్రాంతాల్లో కేక్ కటింగ్ లలో హరీష్ బాబు పాల్గొన్నట్లు తెలిపారు.

వార్డు సచివాలయాలు తనిఖీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

నగరపాలక సంస్థ పరిధిలోని దండిగేరి 20, పెద్ద పడఖాన 21 వార్డు సచివాలయలను మంగళవారం కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ ఎ. భార్గవ్ తేజ అకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తూన్న వివిద పథకాలపై పర్యవేక్షన , ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సేవలపై క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. వార్డు కార్యదర్శుల ,వార్డు వాలంటీల్ల పనితీరును పరిశీలించారు. కార్యలయములో నిర్వహిస్తూన్న రిజిష్టర్లను తనిఖీ చేశారు. తగు సూచనలు ,ఆదేశాలు జారీ చేశారు.

సచివాలయాన్ని తనిఖీ చేస్తున్న కమిషనర్ ఎ.భార్గవ్ తేజ్

జగనన్న ఇళ్ళు లక్ష్యం నెరవేర్చాలి: ఆర్‌డిఓ

ప్రజాశక్తి సి బెళగల్

మండలంలో జగనన్న ఇళ్ళు లక్ష్యం నెరవేర్చాలని ఆర్‌డిఒ హరి ప్రసాద్ సంబందించిన అధికారులకు ఆదేశించారు. మంగళవారం బురాన్ దొడ్డిలో జగనన్న కాలనిని పర్యవేక్షించారు.47 ఇళ్లకు గాను రెండు ఇళ్ళు మాత్రమే నిర్మాణంలో ఉండటం అధికారుల అలసత్వం కారణమని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ 1.80 లక్ష బిల్లులు చాలటం లేదని లబ్దిదారులు అయిష్టంగా ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి లక్ష్యం దిశగా వెళ్లాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఈఈ నాగరాజు,డి ఈ వాసుదేవరా,ఏఈ సుమంత్,తహసీల్దార్ శివశంకర్ నాయక్ వి ఆర్ ఓ పాండురంగయ్య,సిబ్బంది శాంతి లావణ్య తదితరులు పాల్గొన్నారు.

డయల్ యువర్ విద్యుత్ ఎస్ఇకి 8 ఫిర్యాదులు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

ఎపి ఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ కార్యాలయంలో ఎస్‌సి చాంబర్లో మంగళవారం నిర్వహించిన డయల్ యువర్ ఎస్ఇ కార్యక్రమానికి ఎనిమిది ఫోన్ కాల్స్ వచ్చాయని ఎస్ఇ ఎం. ఉమాపతి తెలిపారు. ఇందులో ప్రధానంగా బిల్లులకు సంబంధించి ఒకటి, స్తంభాలకు సంబంధించి మూడు, ఇతరములు నాలుగు ,మొత్తం ఎనిమిది ఫోన్ కాల్స్ వచ్చాయనితెలిపారు. డబ్బులతో కూడినవి మాత్రమే ఆలస్యం అవుతుందని, మిగిలినవన్నీ వీలైనంత త్వరలో సంబంధిత అధికారులతో పూర్తి చేయిస్తామని ఎస్ఇ హామీ ఇచ్చారు.

ఫోన్‌లో మాట్లాడుతున్న ఎస్ఇ. ఉమాపతి

వైద్యాశాలలో సౌకర్యాలపై అలసత్వం తగదు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో వైద్యాధికారులపై చర్యలు తీసుకోవడంలో జిల్లా కలెక్టర్ అలసత్వం తగదని పివైఎల్ జిల్లా కన్వీనర్ రమేష్, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మహేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం నగరంలో గోకారి భవన్‌లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు రాయలసీమ జిల్లాల, పక్క రాష్ట్రాల ప్రజలు రకరకాల అనారోగ్యాల సమస్యలతో అర్ధరాత్రి సమయాల్లో వస్తే ల్యాబ్‌లు పనిచేయని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి వారంలో ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రి వైపు చూడాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిడిఎస్‌యు, పివైఎల్ నాయకులు రాము, దినేష్, దివాకర్, నాయక్, లాజరస్, ఆసిఫ్, మల్లీ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల అక్రిడేషన్లు మూడు నెలలు రెన్యువల్

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

జర్నలిస్టుల అక్రిడేషన్లు మూడు నెలలపాటు రెన్యువల్ చేస్తూ సమాచార కమిషనర్ విజయ్ కుమార్ రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మూడు నెలలపాటు బస్ పాసులు రెన్యువల్ జరుగుతాయన్నారు. మూడు నెలలు కాదు 2 సంవత్సరాల కు ఒకసారి ఇచ్చేలా జిఓ ఇవ్వాలని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కెబి.శ్రీనివాసులు, బి.గోరంట్లప్ప, రాష్ట్ర కార్యదర్శి టి.మద్దిలేటి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిన్న రామాంజనేయులు, నగర అధ్యక్ష కార్యదర్శులు శివ నాగేంద్ర లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఎసిపిగా ఎస్.హయత్ మొయిద్దీన్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగర పాలక సంస్థ...టౌన్ ప్లానింగ్ విభాగంలో కొత్తగా మరో ఎసిపిని ప్రభుత్వం నియమించి ఉత్తర్వులు జారీ చేసింది. నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ లో ఎసిపిగా పనిచేస్తున్న ఎస్.హయత్‌మొయిద్దీన్ కర్నూలు కార్పొరేషన్‌కు బదిలీ చేసిన టౌన్ , కంట్రీ ప్లానింగ్ సంచాలకులు ఆర్‌జె.విద్యులత ఉత్తర్వులు జారీ చేశారు.

ఎమ్మెల్యే హఫీజ్‌ఖాన్‌కు స్వాగతం పలుకుతున్న 9వ వార్డు మహిళలు

వైసిపికి ఇస్తున్న ప్రజాధరణను మరువలేను : ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

వైసిపికి ప్రజలిస్తున్న ఆదరణను ఎన్నటికీ మర్చిపోలేనని కర్నూలు ఎమ్మెల్యే ఆఫీస్ ఖాన్ అన్నారు. కర్నూలు నగరంలోని కవాడిగేరి 9వ వార్డ్ 23వ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు కర్నూలు వార్డు నాయకులు కార్యకర్తలు పూలమాలలు, హారతులతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పార్టీలకు , రాజకీయాలకు అతీతంగా అందరికి మంచి చెయ్యాలనే ఆలోచనతో సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. వాటి అమలుతీరును పరిశీలించడానికి ప్రజల వద్దకు వస్తున్నానని తెలిపారు. ఎవరైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాకపోతే వారికీ ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ప్రతి ఇంటికి న్యాయం చేసిన ఘనత వైసిపికే దక్కుతుందన్నారు. కరోనా కష్టకాలంలో ఎన్ని కష్టాలు వచ్చినా ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెట్టిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వమని అన్నారు. పుట్టిన పిల్లవాడి దగ్గర నుంచి పండు ముసలి వారి వరకు ఒక్కొక్కరికి ఒక్కో పథకం పెట్టి ఆసరా కల్పించిందని చెప్పారు. గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వానికి ఉన్న తేడా ఏమిటో ప్రజలే గమనిస్తున్నారని అన్నారు. పేదరికంతో ఏ ఒక్కరు చదువుకు దూరం కాకూడదన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ప్రజల ఇబ్బందుల్ని నేరుగా కాలి బాటలో 3,648 కిలో మీటర్లు ప్రతి గడప గడపకి నడిసొచ్చి సమస్యలను అధ్యయనం చేసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు 9వ వార్డ్ కార్పొరేటర్ పుల్లమ్మ, నవీన్, పర్వేజ్ ఖాన్, రాజశేఖర్, మజీద్ ఖాన్, తబ్రేజ్ ఖాన్, సమీనా, నాజిమా, జావీద్, అభిద్, ఎల్లేష్, షాకీర్, మెహబూబ్, గోవింద్ రాజులు,అబ్దుల్లా, పి. నూర్ అహ్మద్, బీడీ సలాం, అబ్దుల్ రెహమాన్, ఇర్ఫాన్ చావుస్, సలీం, అక్బర్, నౌషాద్, ఫరూక్, ఇమ్రాన్ అలీ,అమీర్, నజీర్ స్థానిక వార్డ్ నాయకులు మెప్మా ఆర్ పి సచివాలయం సిబ్బంది విద్యుత్ సిబ్బంది మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు..

కోవిడ్ గురించి వివరిస్తున్న వైద్య సిబ్బంది

కోవిడ్ నిబంధనలు పాటించాలి...

ప్రజాశక్తి-మద్దికెర

మద్దికెర ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు నాగేష్, శ్రీలక్ష్మి ఆదేశాల మేరకు హెల్త్‌ఎడ్యుకేటర్ అక్బర్ బాషా స్థానిక సాయినగర్‌లో ప్రజలకు కరోనా బిఎఫ్ 7 వేరియంట్ పై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ జాతరలు, దేవరలు, పండుగలు, ప్రయాణాల నేపథ్యంలో కోవిడ్ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, కోవిడ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. జ్వరం, జలుబు, దగ్గు, గొంతు నొప్పి, వాసన గుర్తించలేక పోవడం వంటి లక్షణాలు ఉంటే కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలన్నారు. చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. మంచి పోషకాహారం తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది అని, తెలిపారు. దీర్ఘకాలిక రోగగ్రస్తులు రక్తపోటు, మధుమేహం, క్యాన్సర్, గుండె సంబంధిత వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిరంజన్ బాబు, హెల్త్ ప్రొవైడర్ ఐశ్వర్య, హెల్త్ సూపర్ వైజర్ సూర్య నారాయణ, కృష్ణమ్మ సచివాలయం హెల్త్ కార్యదర్శి సువర్ణ, ఆశ కార్యకర్తలు,104 సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా శ్యామ్ బాబు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-వెల్దుర్తి

మండల కేంద్రమైన వెల్దుర్థిపట్టణంలో తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో సోమవారం పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కేఇ, శ్యాంబాబు పుట్టినరోజు వేడుకలు మండల టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల టిడిపి అధ్యక్షులు బలరాం గౌడ్, టిడిపి జిల్లా నాయకులు శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో టిడిపి విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కార్యక్రమంలో సుదేపల్లె జయరాముడు, రామకృష్ణ ఆచారి, సుధాకర్ గౌడ్, అమర్నాథ్ గౌడ్, మద్దిలేటి, ఎర్రబజారు , ఐజయ్య, రాఘవేంద్ర గౌడ్, రాజు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఎమ్మెల్యే ఎంఏ హఫీజ్ ఖాన్‌ను సన్మానిస్తున్న ఆరెకటిక సంఘం నేతలు

ఆరెకటికలకు అండగా ఉంటా

ఆత్మీయ సన్మాన సభలో ఎమ్మెల్యే ఎంఏ హఫీజ్ ఖాన్

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్ : ఆరెకటికలకు ఎల్లవేళలా అండగా ఉంటానని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ.హఫీజ్ ఖాన్ అన్నారు. మంగళవారం రాయల్ ఫంక్షన్ హాల్‌లో బిసి సంక్షేమశాఖ ఆదేశాల మేరకు ఆరెకటిక కుల పెద్దలకు, కుల సంఘాల నాయకులకు సన్మాన కార్యక్రమం ఆరెకటిక కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున ఆరెకటికలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్పొరేషన్ డైరెక్టర్లు కుల పెద్దలు పలు సమస్యల పై చర్చించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ హాజరయి ఆరెకటికలను సామాజికంగా రాజకీయంగా వైసిపి ప్రభుత్వం భరోసా కల్పించిందని అని కొనియాడారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్లు గౌతమ్, విద్యాసాగర్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం అధ్యక్షులు ఆలూరు లక్ష్మణ్ రావు ,జాతీయ కోర్ కమిటి సభ్యులు ప్రతాప్, డైరెక్టర్లు శివ రామ్ బాబాజి, దివాంజి, నాగేంద్ర, ఉమామహేశ్వరి, మంజు భార్గవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి
బుధవారం 28 డిసెంబర్ 2022
5
నంద్యాల

బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంపి.గఫూర్

కార్మికుల హక్కుల కోసం పోరాటమే మార్గం

- కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- ఏప్రిల్ 5న ఢిల్లీలో కార్మిక శక్తిని చూపాలి
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంపి.గఫూర్ పిలుపు
- ఉత్తేజంగా ప్రారంభమైన సిఐటియు జిల్లా మహాసభ
- నంద్యాలలో కదం తొక్కిన కార్మిక వర్గం

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

కార్మికుల హక్కుల సాధన కోసం పోరాటమే మార్గమని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ.గఫూర్ సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజావ్యతిరేక పాలనను సాగిస్తున్నాయన్నారు. నంద్యాల జిల్లా సిఐటియు ద్వితీయ మహాసభ ప్రారంభం సందర్భంగా నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఒ కాలనీలో ఉన్న సిఐటియు కార్యాలయం నుండి టెక్కె మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సంఘటిత, అసంఘటిత కార్మికులు, స్కీమ్ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ నినాదాలు చేశారు. టెక్క మార్కెట్ యార్డులో జరిగిన బహిరంగ సభకు సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం అధ్యక్షత వహించారు.

ఎంఎ.గఫూర్ మాట్లాడుతూ కార్మిక చట్టాల మార్పుకు వ్యతిరేకంగా మూడుసార్లు సమ్మె చేసినా కేంద్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. మతం పేరుతో ప్రజలు, కార్మికుల మధ్యన చిచ్చు పెడుతూ కార్మికుల హక్కులను హరించి వేస్తుందన్నారు. ప్రజలు, కార్మికుల గురించి పాలకులు ఆలోచించడం లేదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్ళు దాటిన నేటికీ పేదలు, కార్మికుల బతుకులు అధ్వానంగానే ఉన్నాయన్నారు. కార్మికులు, ప్రజలు , ఉద్యోగులు లేకుండా ఏ ఫ్యాక్టరీలో ఉత్పత్తి, దేశంలో సంపాదన సృష్టించలేమని అలాంటి కార్మికులు ప్రజల పట్ల పాలకులు అనుకూలంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ ఆశ వర్కర్లు స్కీమ్ వర్కర్ల సంక్షేమాన్ని కేంద్రం చూడాల్సి ఉండగా తన బాధ్యతను విస్మరించి రాష్ట్రాల పైన వది లేయడంతో రాష్ట్రాలు బడ్జెట్ లేదనే సాకుతో పట్టించుకోవడం లేదన్నారు. దేశంలో అసంఘటిత కార్మికులు 40 కోట్ల మంది ఉన్నారని, వారికి కనీస వేతనం జాతీయ లేబర్ కమిషన్ సూచించినప్పటికీ వాటి ఊసే కేంద్రం ఎత్తడం లేదన్నారు. బ్రిటిష్ కాలంలో సాధించుకున్న చట్టాలను నరేంద్ర మోడీ నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించి, కార్మిక హక్కులను కాలరాస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి కార్మికుల సంక్షేమాన్ని విస్మరించారన్నారు. 70 షెడ్యూల్ పరిశ్రమలలో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని కోరినా నేటికీ వారి సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. జూట్ పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు ఇతర పొరుగు రాష్ట్రాల్లో రూ.15వేల వరకు వేతనాలు ఇస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం రూ.7000 మాత్రమే ఇస్తూ వెట్టిచాకిరి చేయించుకుంటున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఒకటో తారీఖుకు ఉద్యోగుల జీతాలు చెల్లించే పరిస్థితి లేదన్నారు. కార్మిక ప్రజా ఉద్యమాల పైన ఉక్కు పాదం మోపాలని చూస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే వైసిపి ప్రభుత్వానికి పడుతుందని గఫూర్ హెచ్చరించారు. విఆర్‌ఎల సాధించుకున్న డిఎను వైసిపి ప్రభుత్వంవారి నుండి వెనక్కి కట్టించుకోవడం దుర్మార్గమన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి రూ.1,250 కోట్లను ప్రభుత్వ ఖజానాలోకి తీసుకున్నారన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమానికి లక్షలాది మంది కార్మికులు తరలివచ్చి కార్మిక శక్తిని నరేంద్ర మోడీకి చూపించాలన్నారు. రాష్ట్రంలో స్కీమ్ వర్కర్ల, మార్చి నెలలో చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వనున్నామని, కార్యక్రమంలో అంగన్వాడి, ఆశ వర్కర్లు, విఆర్‌ఎలు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని పాలకుల చర్యలను ఎండగట్టాలన్నారు.

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో కార్మికులు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. ఉద్యోగులుగా పని చేస్తున్న వారిని గౌరవప్రదంగా చూసే పరిస్థితి లేదన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో జగన్‌లు ఎన్నికల ముందు ప్రజల పక్షాన నిలుస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని ఎన్నికలు అయ్యాక అధికారంలోకి కార్మికులను ఉద్యోగులను ప్రజలను పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ కంటే మంచి పాలన అందిస్తామని, ఆకాశాన్నింటిన ధరలను నేలపైకి తెస్తామని చెప్పిన బిజెపి అధికారం చేపట్టాక ప్రజల పైన రెట్టింపు ధరలు పెంచారన్నారు. స్మశానాలలో శవపేటికలపైన కూడా జిఎస్‌టి వేసిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు. 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ప్రభుత్వం నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తూ ఆదాని, అంబానీల వైపు చూస్తున్నాడని విమర్శించారు. బహిరంగ సభలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎ. నాగరాజు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు టి.రమేష్ కుమార్, ఎపి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నిర్మలమ్మ, సిఐటియు నగర కార్యదర్శి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు డి.లక్ష్మణ్ జిల్లా నాయకులు వి.బాల వెంకట్, పట్టణ ఉపాధ్యక్షులు వెంకటలింగం,వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సిఐటియు ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో కార్మికుల భారీ ప్రదర్శన, అగ్రభాగాన ఎంఎ.గఫూర్, కె.ధనలక్ష్మి తదితరులు

నంద్యాలలో కదం తొక్కిన కార్మిక వర్గం భారీ ప్రదర్శన

సిఐటియు ద్వితీయ మహాసభల సందర్భంగా నంద్యాల ఎన్‌జిఒ కాలనీలో ఉన్న సిఐటియు కార్యాలయం నుండి మార్కెట్ యార్డ్‌వరకు నిర్వహించిన ర్యాలీలో కార్మిక వర్గం కదం తొక్కింది. వివిధ రంగాల్లో పనిచేస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మికులు స్కీం వర్కర్లు జిల్లా నలుమూలల నుండి తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ర్యాలీ అగ్రభాగాన సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ.గఫూర్, రాష్ట్ర నాయకులు ధనలక్ష్మి, సిపిఎం జిల్లా కార్యదర్శి పి.రమేష్‌కుమార్, సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి యేసురత్నం, ఎ.నాగరాజు, జిల్లా నాయకులు ఎల్లయ్య, రణధీర్, రత్నయ్య, ఎల్లయ్య, నిర్మలమ్మ, షేభారాణి, నాయకులు మధు, తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీకి సంఘీభావం తెలిపిన రైతు సంఘం నాయకులు..

మహాసభ సందర్భంగా నిర్వహించిన కార్మిక ప్రదర్శనకు రైతు సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. తాలూకా పోలీస్ స్టేషన్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో పూలు చల్లుతూ ర్యాలీకి స్వాగతం పలికారు.

కార్మికుల పక్షాన సిఐటియు నిరంతరం పోరాటం ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రాకేష్‌రెడ్డి

కార్మికుల పక్షాన సిఐటియు నిరంతరం పోరాడుతుందని మహాసభ ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు మధుచిన్నపిల్లల వైద్యశాల ఎండి డాక్టర్ జూపల్లి రాకేష్‌రెడ్డి అన్నారు. సిఐటియు నంద్యాల జిల్లా ద్వితీయ మహాసభ ఎన్‌జిఒ కాలనీ నేషనల్ పిజి కళాశాల టి.షడ్రక్‌నగర్‌లో మహాసభ ప్రారంభమైంది. డాక్టర్ రాకేష్ రెడ్డి అధ్యక్షోపన్యాసం చేశారు. 1974లో ఏర్పడిన సిఐటియు 52 సంవత్సరాల ప్రస్థానంలో అనేక ఆటుపోట్లను ఒడిదుడుకులను ఎదుర్కొని కార్మికుల ప్రజల పక్షాన నిలబడి వారి సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. కార్మికులు యజమానులు బాగుండాలని రెండు వైపులా ఆలోచించి పని చేసే సంఘం సిఐటియు అని ఆయన తెలిపారు. కార్మికులు లేనిదే సంస్థలు, యజమానులు లేరని, వారు వేసే శ్రమ ఫలితమే ఉత్పత్తి ఆదాయాలు వస్తున్నాయని అన్నారు.

ప్రతినిధుల సభ ప్రారంభం

సిఐటియు నంద్యాల జిల్లా ద్వితీయ మహాసభ సందర్భంగా మంగళవారం ప్రతినిధుల సభ ప్రారంభమైంది. నంద్యాల పట్టణంలోని ఎన్‌జిఒ కాలనీలో ఉన్న నేషనల్ పిజి కళాశాల టి.షడ్రక్‌నగర్‌లో సిఐటియు జిల్లా ద్వితీయ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. సిఐటియు జెండాను సీనియర్ నాయకులు తోట మద్దులు ఆవిష్కరించారు. ప్రారంభ సభకు ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు చిన్నపిల్లల ప్రముఖ వైద్యులు డాక్టర్ రాకేష్ రెడ్డి, సిఐటియు రాష్ట్ర నాయకులు ధనలక్ష్మి లు హాజరయ్యారు. ప్రారంభోపన్యాసం రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి చేశారు. అనంతరం సిఐటియు ఈ మూడేళ్ల కాలంలో చేసిన కార్యకలాపాలను, భవిష్యత్ కర్తవ్యాల నివేదికను జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నాగరాజు కార్యదర్శి నివేదికను ప్రతినిధుల సభలో ప్రవేశపెట్టారు. రెండు రోజులు పాటు జరిగే మహాసభలకు అధ్యక్ష వర్గంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏసు రత్నం, ఎల్లయ్య, నిర్మలలు వ్యవహరించారు.

విశాఖ ఉక్కును ప్రయివేటీకరించరాదు మహాసభలో రెండు తీర్మానాలకు ఏకగ్రీవ ఆమోదం

సిఐటియు జిల్లా మహాసభలో రెండు తీర్మానాలను ప్రతినిధుల ముందు ఉంచగా ఏకగ్రీవంగా ఆమోదించింది. అందులో విశాఖ ఉక్కును ప్రైవేటుకరించరాదని సిఐటియు జిల్లా నాయకులు రత్నమయ్య తీర్మానాన్ని ప్రవేశపెట్టగా సీనియర్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు టి.మద్దులు బలపరిచారు. అలాగే స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు హరిత తీర్మానాన్ని ప్రవేశపెట్టగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు నాగమణి బలపరిచారు. ఈ రెండు తీర్మానాలను మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది.

జెండాను ఆవిష్కరిస్తున్న సీనియర్ నాయకులు టి.మద్దులు

మహాసభకు విచ్చేస్తున్న రాష్ట్ర, జిల్లా నేతలకు స్వాగతం పలుకుతున్న రైతు సంఘం నాయకులు

షడ్రక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ రాకేష్‌రెడ్డి

ధర్మారెడ్డిని పరామర్శిస్తున్న విజయమ్మ

ధర్మారెడ్డికి వైఎస్ విజయమ్మ పరామర్శ

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

టిటిడి ఇఒ ధర్మారెడ్డి కుటుంబాన్ని సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మాతృమూర్తి వైఎస్ విజయమ్మ పరామర్శించారు. ఇటీవల ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళి గుండెపోటుతో అకాలమరణం పొందిన విషయం విధితమే. ఈ క్రమంలో మంగళవారం మండలంలోని పారుమంచాల గ్రామానికి వచ్చిన విజయమ్మ ఈఓ ధర్మారెడ్డిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. చంద్రమౌళి చిత్రపటానికి విజయమ్మ నివాళులర్పించారు. అలాగే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కెవిపి రామచంద్రారావు, నంద్యాల జిల్లా ఎస్‌పి రఘువీర్ రెడ్డిలు ధర్మారెడ్డిని పరామర్శించారు.

వారబందీ పద్ధతిలో సాగునీరు : ఎస్ఇ

ప్రజాశక్తి - రుద్రవరం

రబీ సీజన్లో సాగుచేసిన వివిధ పంటలకు వారబందీ పద్ధతిలో తెలుగు గంగ కాలువ రైతులకు సాగునీరును అందివ్వనున్నట్లు తెలుగు గంగ ఎస్ఈ వెంకట రమణయ్య తెలిపారు. మంగళవారం వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి మండల కేంద్రానికి సమీపంలో ఉన్న 20వ బ్లాకు వరకు తెలుగు గంగ ప్రధాన కట్టను, కట్ట వెంట ఉన్న పలు బ్లాకులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటలకు సాగునీరును పుష్కలంగా తెలుగు గంగ నీరు వృధా కాకుండా రైతులకు అందించాలనే ఉద్దేశంతో వారబందీ పద్ధతిలో అందివ్వనున్నట్లు చెప్పారు. చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు పుష్కలంగా అందకపోవడంపై ఉపకాలువల వెంట కొన్ని మరమ్మతు పనులు చేయవలసి ఉందన్నారు. మరమ్మతు పనులకు నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపామన్నారు. నిధులు మంజూరైన వెంటనే వచ్చే వేసవిలో మరమ్మతు పనులను పూర్తిస్థాయిలో చేపట్టి చివరి ఆయకట్టు రైతులకు సాగునీరును పుష్కలంగా అందిస్తామన్నారు. తెలుగు గంగ ఈఈ చిన్న కొండారెడ్డి, డి ఈ ఓబుల రెడ్డి, ఏఈ రామసేసు, టిజిపి సిబ్బంది పాల్గొన్నారు.

బ్లాక్‌లను పరిశీలిస్తున్న అధికారులు

లబ్ధిదారులకు ద్వైవార్షిక ఆర్థికసాయం

- అర్హులైన 8,974 మందికి రూ.14.05 కోట్లు
- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నవరత్నాల సంక్షేమ పథకాల్లో అర్హులై ఉండి పొరపాటున ఏ కారణం చేతనైనా లబ్ధి అందుకోలేకపోయిన లబ్ధిదారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ద్వైవార్షిక నగదు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలు సంక్షేమ పథకాల్లో అర్హత ఉండి రాష్ట్రవ్యాప్తంగా మిగిలిపోయిన 2,79,065 మంది లబ్ధిదారులకు రూ.590.91 కోట్లను కంప్యూటర్ బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. నంద్యాల కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వర్చువల్ విధానం ద్వారా జిల్లా కలెక్టర్‌తో పాటు ఎమ్మెల్సీ ఇషాఖ్ బాషా, మార్క్‌ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఒ సుబ్బారెడ్డి, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, డిఇఒ అనురాధ, సాంఘిక సంక్షేమ శాఖ డిడి చింతామణి తదితరులు వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులై వుండి పొరపాటున ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందుకోలేకపోయిన అర్హులకు మరో అవకాశం ఇచ్చి, వాటిని వెరిఫై చేయించి జిల్లాలో 8,974 మందికి రూ.14 కోట్ల 05 లక్షల 45 వేల 750లు సంబంధిత లబ్ధిదారుల ఖాతాలో జమ చేశారన్నారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ, మార్క్‌ఫెడ్ చైర్మన్, సంబంధిత అధికారులు మంజూరు పత్రాలు అందజేశారు.

చెక్కును అందజేస్తున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాషా తదితరులు

జాతీయ రహదారి సర్వేను తహశీల్దార్ పరిశీలన

ప్రజాశక్తి - బండి ఆత్మకూరు

కల్వకుర్తి-నంద్యాల నేషనల్ హైవే-167కే రహదారి సర్వే పనులను తహశీల్దార్ ఉమారాణి మండల సర్వేయర్ శివ ప్రసాద్‌తో కలిసి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో జాతీయ రహదారి నిర్మాణం కోసం సుమారు 109 ఎకరాల భూమి గుర్తించి హైవే అథారిటీ అధికారులు పెగ్ మార్క్ వేశారని, ఇందులో భాగంగా అలైన్మెంట్‌లో సర్వే నంబర్లు గుర్తింపు, భూములు కోల్పోతున్న రైతుల వివరాలు, విస్తీర్ణం గుర్తించడం కోసమే సర్వే చేపట్టినట్లు చెప్పారు. సబ్ డివిజన్ల ప్రక్రియ పూర్తవగానే జిల్లా ఉన్నతాధికారులకు నివేదికలు నివేదించి పత్రాలు రైతులకు అందిస్తామన్నారు. ఆ తర్వాత హైవే అథారిటీ అధికారులు, ఉన్నత స్థాయి అధికారులు రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల వివరాలు ఆయా గ్రామాల్లోని సచివాలయ కార్యాలయాల నోటీస్ బోర్డ్‌లో పొందుపరుస్తారన్నారు. ఆమె వెంట ఆర్ఐ సుప్రియ, వీఆర్వోలు రామకృష్ణ, అబ్దుల్ కలాం తదితరులు ఉన్నారు.

జాతీయ రహదారి సర్వే పరిశీలిస్తున్న తహశీల్దార్

తొలగించిన పెన్షన్ల జాబితాను మళ్లీ పరిశీలించాలి

- మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

ప్రజాశక్తి - డోన్

డోన్ పట్టణంలో ఇటీవల తొలగిపోయిన పెన్షన్‌దారుల జాబితాను మళ్లీ క్షుణ్ణంగా పరిశీలించాలని మున్సిపల్ చైర్మన్ సప్తశైల.రాజేష్ అన్నారు. మంగళవారం డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సచివాలయ వెల్ఫేర్ సెక్రెటరీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత ఉండి ఆన్లైన్లో జరిగిన టెక్నికల్ ఇబ్బందులతో పొలాలు, ఇళ్ల కొలతలు, పవర్ బిల్, ఇన్ కమ్ టాక్స్ ప్లేయర్ తప్పులను సరిచేసి అర్హులకు తిరిగి పెన్షన్ అమలు చేసేలా సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలన్నారు. పట్టణంలో అర్హులైన పెన్షన్ దారులకు 809 పైగా రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు తొలగిపోయాని చెప్పారు. పెన్షన్ తీసుకుంటున్న బాధితులకు న్యాయం చేసే విధంగా మరోసారి సమగ్ర విచారణ చేసి పెన్షన్ అందించే విధంగా ముందుకు వెళ్లాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, సచివాలయ సెక్రెటరీలు, వెల్ఫేర్ అడ్మిన్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

బుడగ జంగాల కాలనీలో

సొంత నిధులతో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు

- వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి
- వైసిపి నాయకులు షేక్ ఆజాద్

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని సద్దాం కాలనీలోని బుడగ జంగాల కాలనీలో వైసిపి 8వ వార్డు నాయకులు షేక్ ఆజాద్ తన సొంత నిధులు 20 వేల రూపాయలు ఖర్చు చేసి విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశారు. గత 15 సంవత్సరాలుగా పాలకులు మారారు గాని.. బుడగ జంగాల కాలనీలో సమస్యలు పరిష్కారం కాలేదు. ఎనిమిదో వార్డు వైసిపి ఇన్చార్జిగా అజాద్ బాధ్యతలు చేపట్టాక కాలనీలోని సమస్యల పరిష్కారానికి ఆయన శ్రీకారం చుట్టారు. శాసన మండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు కాలనీలో సమస్యలు తెలుసుకుంటూ పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆజాద్ విలేకరులతో మాట్లాడుతూ 8వ వార్డు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

బుడగ జంగాల కాలనీ వాసులతో వార్డు ఇంచార్జ్ ఆజాద్

ప్లాస్టిక్ బియ్యాన్ని చూపుతున్న గిరిజనులు

గిరి పుత్రులకు రేషన్ పంపిణీలో నకిలీ బియ్యం

- బంక, జిగట, ముద్దలుగా అవుతున్న అన్నం

ప్రజాశక్తి - మహానంది

మండలంలోని మహానంది గ్రామంలోని చెంచులక్ష్మి గూడెంలో గిరిజనులకు చౌక దుకాణం ద్వారా పంపిణీ చేసిన బియ్యంలో నకిలీ బియ్యం వచ్చాయి. గిరిజనులు రేషన్ బియ్యాన్ని వండగా అన్నం బంక బంక, జిగట కట్టుకొని, ముద్దలుగా వుంటలుగా మారి మెత్తగా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బియ్యంతో చేసిన అన్నం తిన్న వారికి కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు వస్తున్నాయని చెంచుగూడెం వాసులు వాపోతున్నారు. చెంచు గూడెంలో సుమారు 50 కుటుంబాలు, 100 మందికి పైగా నివాసం వుంటున్నారు. గత రెండు నెలలుగా బియ్యం ఈ విధంగా కల్తీ రావడంతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గిరిపుత్రులు పేర్కొంటున్నారు. బియ్యం సరిగ్గా లేక ప్రతి రోజూ పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఉందని తెలిపారు. ఒకవైపు ప్రభుత్వాధికారులు చెంచుగూడెం వాసులకు పౌష్టిక ఆహారం అందిస్తున్నామని చెబుతుండగా మరోవైపు రేషన్ బియ్యంలో కల్తీ ప్లాస్టిక్ బియ్యం కలుపుతుండడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ రేషన్ బియ్యం వల్ల అన్నం తినలేని పరిస్థితి ఎదుర్కొంటున్నామని, పిల్లలకు తినిపిస్తే వాంతులు, జ్వరాలు వస్తున్నాయని చెబుతున్నారు. ఆ కల్తీ బియ్యాన్ని వేరు చేసి మంచి బియ్యంతో వండటానికి గంటలకొద్దీ సమయం పడుతుందని, ఆ మంచి బియ్యాన్ని పోగు చేసి అన్నం తయారు చేసుకుంటున్నామని పేర్కొంటున్నారు.

29న ఎమ్మెల్యే శిల్పా రాక

బండి ఆత్మకూర్ : ఈ నెల 29న ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ చేయుటకు శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి వస్తున్నట్లు ఎంఇఒ కరీం మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఘాట్ రోడ్డులో కొండను ఢీకొన్న లారీ

మహానంది : నంద్యాల-గిద్దలూరు నల్లమల ఘాట్ రోడ్డు ప్రాంతంలో కొండను లారీ ఢీకొన్న ఘటన సోమవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలు.. ప్రకాశం జిల్లాకు చెందిన లారీ గిద్దలూరు నుండి నంద్యాల వైపు వస్తుండగా అదుపుతప్పి దొరబావి సమీపంలో రాతి కొండను ఢీకొంది. డ్రైవర్ స్వల్ప గాయాలతో పడి వుండగా స్థానికులు గమనించి, అతన్ని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.

గురుకుల పాఠశాలను డిసిఒ తనిఖీ

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని లక్ష్మాపురం అంచ సమీపాన ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను డిసిఒ శ్రీదేవి మంగళవారం తనిఖీ చేశారు. వంట గది, పాఠశాల, రికార్డులను పరిశీలించారు. ఎఫ్-2 పరీక్షలు, హాఫ్ ఇయర్లీ పరీక్ష పేపర్లను పరిశీలించారు. విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థినిలకు నీటి సమస్య రాకుండా చూసుకోవాలన్నారు. ముఖ్యంగా రాత్రిపూట నీటి వసతి కల్పించాలని సిబ్బందికి సూచించారు.

డిసిఒ ఆదేశాలు భేఖాతరు - గురుకులంలో సాయంత్రం వార్డెన్ ఒక్కరే

మండలంలోని లక్ష్మాపురం అంచ సమీపాన ఉన్న బిఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో సాయంత్రానికి ఒక వార్డెన్ తప్ప మిగతా ఉపాధ్యాయులు ఒక్కరూ కూడా ఉండకుండా అందరూ వెళ్లిపోయారు. ఉదయం డిసిఒ తనిఖీ చేసి వెళ్లిన తరువాత సాయంత్రం విద్యార్థినుల స్టడీ అవర్స్ పట్టించుకోకుండా వెళ్లిపోవడం శోచనీయం. నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసింది. అయితే ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు నిర్వహించకపోవడంతో పాఠశాలలో ఉతీర్ణిత శాతం తగ్గిపోయిందని పలువురు పేర్కొంటున్నారు. గతంలో ఈ గురుకుల పాఠశాలలో ఉతీర్ణత శాతం ఎంతో బాగుండేదని, ప్రస్తుతం ఉపాధ్యాయులు ఇలా సాయంత్రానికే ఒక్కరూ కూడా లేకుండా వెళ్లిపోతే స్టడీ అవర్స్‌లో విద్యార్థినిలను ఎవరు చదివిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. డిసిఒ తనిఖీలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఉపాధ్యాయులకు సూచించిన కొన్ని గంటలలోనే ఆదేశాలను బేఖాతర్ చేసి వెళ్లిపోయారు. ఉన్నతాధికారులు కూడా తూతూ మంత్రంగా తనిఖీ చేయకుండా ఉపాధ్యాయులు సక్రమంగా విధులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థినిల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ప్రభుత్వ కుట్రను తిప్పికొట్టండి : సిపిఐ

నంద్యాల : నంద్యాల మండలం చాబోలు గ్రామాన్ని ఇండస్ట్రియల్ ఏరియాగా ప్రకటించి రైతులకు ఏమాత్రం ముందస్తుగా సమాచారం ఇవ్వకుండా పేపర్ ప్రకటన ఇచ్చామని చెప్పి ప్రభుత్వ యంత్రాంగం రైతులను బెదిరించి వారి భూములను అతి కారుచౌకగా దోచుకొనేందుకు చేస్తున్న కుట్రను తిప్పికొట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చాబోలు గ్రామ రైతులకు సిపిఐ అండగా ఉంటూ ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని తెలిపారు.

31న సింగనపల్లిలో కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - అవుకు

మండలంలోని సింగనపల్లి గ్రామంలో నూతన సంవత్సరం సందర్భంగా ఈ నెల 31న కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగనపల్లిలోని సిఎస్సి చర్చి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీలకు 30వ తేదీలోగా 500 రూపాయలు ప్రవేశ రుసుము చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. మొదటి బహుమతిగా రూ.10,016, రెండవ బహుమతి రూ.6,016 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

వైఎస్ఆర్ బీమా చెక్కు అందజేత

ప్రజాశక్తి - మహానంది

మండలంలోని గాజులపల్లి గ్రామానికి చెందిన ఆవుల నాగన్న ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో ఆయనకు వైఎస్ఆర్ బీమా కింద మంజూరైన తక్షణసాయం రూ.10 వేలు నామిని ఆయన భార్య టి.వెంకటలక్ష్మికి వైసిపి నాయకులు కొండా మధుసూదన్ రెడ్డి మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి చంటి, పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, వెల్ఫేర్ అసిస్టెంట్ లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డలోని రామలింగారెడ్డి కళ్యాణమండపంలో రాష్ట్ర స్థాయి తైక్వాండో క్రీడా పోటీలు ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శులు లక్ష్మయ్య, రమణారెడ్డిలు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ 66వ రాష్ట్రస్థాయి పాఠశాల క్రీడా సమాఖ్య, రాష్ట్రస్థాయి తైక్వాండో అండర్-17, 14 బాల బాలికల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రీడా పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల నుంచి సుమారు 680 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు. ఉమ్మడి జిల్లాల విద్యాశాఖ అధికారులు రంగారెడ్డి, అనురాధ ఆధ్వర్యంలో పాఠశాలల క్రీడా సమాఖ్య జరిపిస్తుందన్నారు. సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి, దాదాపీర్, శ్రీధర్, దేవేంద్ర, బాబు, నాగేంద్ర, శ్రీనాథ్ రెడ్డి, ఆశాజ్యోతి, భారతి, పిడి నరసింహ, ప్రతాప్, ఓబన్న, మనోహర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

టూరిస్టు హోటల్‌ను సీజ్ చేయాలి

- యువజన, ప్రజా, విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్

నంద్యాల అర్బన్ : నంద్యాల నడిబొడ్డున గల టూరిస్ట్ హోటల్‌లో ఈ నెల 8న కస్టమర్ ప్లేటులోని ఇడ్లీ సాంబారులో 'బల్లి' వచ్చిన ఘటన జరిగి మూడు వారాలవుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు చర్యలు తీసుకోవడంలో ఘోరంగా వైఫల్యం చెందారని, తక్షణమే హోటల్‌ను సీజ్ చేయాలని యువజన, ప్రజా, విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సంజీవనగర్ గేట్లోని టూరిస్ట్ హొటల్ ఎదుట వారు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం హొటల్ ఎదుట దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా యువజన ప్రజా విద్యార్థి సంఘాల నేతలు రామినేని రాజునాయుడు, బందెల ఓబులేసు, వంకిరి రామచంద్రుడు, ధనుంజయుడు, పెరుగు శివకృష్ణ యాదవ్, జయరాజు, పూల వెంకట్, రవీంద్రనాయక్, హనుమంతు, ఎర్రిస్వామి, స్టీఫెన్ మాట్లాడారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇడ్లీ సాంబారు పేట్‌లో 'బల్లి' ఘటనపై విచారణ చేపట్టి టూరిస్ట్ హోటల్ ఫుడ్ లైసెన్స్ గుర్తింపును రద్దు చేసి, సీజ్ చేయాలని, లేని పక్షంలో హొటల్ ఎదుట రోజువారి ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

మొబైల్ ఆధార్ క్యాంప్‌ను ఎంపిడిఒ తనిఖీ

కొలిమిగుండ్ల : మండలంలోని నందిపాడు గ్రామ సచివాలయంను, మొబైల్ ఆధార్ క్యాంప్‌ను మంగళవారం ఎంపీడీవో సుబ్బరాజు తనిఖీ చేశారు. అనంతరం గ్రామ సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రైతు భరోసా కేంద్రంలను, నాడు నేడు కార్యక్రమం కింద జరుగుతున్న స్లాబ్ పనులను పరిశీలించారు. ఆ తర్వాత ఎంపీపీ ఎలిమెంటరీ స్కూలు(మెయిన్), అంగన్ వాడి స్కూల్‌లలో మధ్యాహ్న భోజన పథకం మెనూ, కోడి గుడ్ల స్టాక్, ఖర్చు వివరాలు పరిశీలించారు. సర్పంచి గురివి రెడ్డి, ఎంపిటిసి పుష్పరాణి, పంచాయతి సెక్రటరీ బోయాజ్ మొబైల్ ఆధార్ క్యాంప్ టీమ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

విద్యార్థులు సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. జగనన్న విద్యార్థి దీవెన కార్యక్రమంలో భాగంగా మంగళవారం సున్నిపెంటలోని ప్రభుత్వ ప్రాజెక్టు పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలనే ఉద్దేశంతో పేదరికంతో ఉన్న విద్యార్థులకు ఆసరాగా ఈ ట్యాబ్‌ల పంపిణీని ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. విద్యా కమిటీ చైర్మన్ మేరీ మాట్లాడుతూ పాఠశాలలో ఎమ్మెల్యే చొరవతో రూ.81 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో ఎంఇఒ జానకి రామయ్య, పాఠశాల హెచ్‌ఎం ప్రేమ సాగర్, వైసిపి సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, నాయకులు వట్టి వెంకటరెడ్డి, భరత రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. **సంజామల :** సంజామలలోని స్త్రీ శక్తి భవనంలో 8వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ట్యాబ్‌లు పంపిణీ చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థితికి రావాలని కోరారు. ఎంపిడీవో విజయ్ కుమార్ రెడ్డి, ఎంఈఓ శుక్రునాయక్, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ గుండం సూర్యప్రకాశ్ రెడ్డి, పెండేకంటి కిరణ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు ముదిగేడు శేఖర్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, హెచ్‌ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది దేశంలోనే మన రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కంకణం కట్టుకున్నారని శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డిలు అన్నారు. పట్టణంలోని ఎద్దుల పాపమ్మ ఉన్నత పాఠశాలలో ఉచిత ట్యాబ్‌ల పంపిణీకి వచ్చిన మండలి విప్, ఎమ్మెల్యేలకు ఎంఇఒ శోభావివేకవతి ఆధ్వర్యంలో విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపణీ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి రామ సుబ్బారెడ్డి, ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిశీలకులు బైరెడ్డి నరసింహారెడ్డి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ దిల్షాద్ నాయక్, పుట్లాలమ్మ ఆలయ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి,మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్ బాబు, మున్సిపాలిటి వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, కౌన్సిలర్ గొట్లురు సుధాకర్ రెడ్డి, ఆజాద్, రమేష్ గౌడ్, నాసారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **పగిడ్యాల :** రాష్ట్ర ప్రభుత్వం విద్యలో విప్లవాత్మక సాంకేతిక మార్పులను చేపడుతుందని ఎంఇఒ పి.సుభాన్ అన్నారు. స్థానిక ఎంఆర్పి భవనంలో హెచ్‌ఎంలకు ట్యాబ్‌లు అందచేశారు. ఆయన మాట్లాడుతూ మండలంలో వివిధ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 516 ట్యాబ్‌లు మంజూరయ్యాయని తెలిపారు. నేడు పాములపాడులో ఎమ్మెల్యే ఆర్థర్ ఆధ్వర్యంలో ట్యాబ్‌లు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

- సమయ పాలన పాటించకపోతే ఇళ్లకు వెళ్లిపోండి

ప్రజాశక్తి - కొత్తపల్లి

కొత్తపల్లిలో మంగళవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు కావడంతో నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల స్థాయి అధికారులు సమయ వేళలు పాటించకుండా ఇష్టారాజ్యంగా వస్తున్నారని మండిపడ్డారు. పని చేయకపోతే ఇళ్లకు వెళ్లిపొండని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటికి వెళ్లిన ఎమ్మెల్యేకు స్థానిక మహిళలు పలు సమస్యలను విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులను పిలిచి పరిష్కరించాలని ఆదేశించారు. మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, కనీసం సిసి రహదారులపై ఉన్న మురుగునీటిని బయటికి పంపించడంలోనూ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అధికారులు ఉన్న వారికి పనులు చేస్తారు పేదల పనులు మాత్రం షరతులు పెట్టి నిలిపివేయడం దారుణమన్నారు. రాబోవు రోజుల్లో మండల కేంద్రంలో డ్రైనేజీ కాలువలు ఏర్పాటు, మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. లేనిపక్షంలో సంబంధిత అధికారులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మేరీ, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఈవోఆర్‌డి శ్రీనివాసులు నాయుడు, ఏపిఎం పుల్లయ్య, పంచాయతీరాజ్ ఏఈ రామచంద్రయ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ దేవ జయమ్మ, వ్యవసాయ అధికారి మహేష్, ఏపీవో శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ త్రిలోకేశ్వర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ రాజు, సచివాలయం అధికారులు, సర్పంచులు చంద్రశేఖర్ యాదవ్, విజయ్ కుమార్, వైసిపి మండల నాయకులు రఫీ, శ్రీనాథ్ రెడ్డి, శివారెడ్డి, మల్లికార్జున యాదవ్, పరశురాముడు, సుబ్బరాయుడు, ప్రసాద్, సుబ్బన్న, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

నివాళ్లులర్పిస్తున్న నాయకులు

గుండెపోటుతో తిరుపతమ్మ మృతి

- టిడిపి, పలువురు నాయకుల ఘన నివాళి

పాములపాడు : పాములపాడు మండలం ఎర్ర గూడూరు గ్రామంలో సొగరాజు తిరుపతమ్మ (58) గుండెపోటుతో సోమవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలిసిన టిడిపి మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, నంద్యాల జిల్లా బీసీ సెల్ కార్యదర్శి శివ శంకర్ స్వామి, నాయకులు హనుమంతు నాయక్, చెలిమిల్ల మాజీ సర్పంచ్ భూషణం, పలువురు నాయకులు మంగళవారం ఉదయం ఆమె ఇంటికి చేరుకుని నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ తిరుపతమ్మ భర్త సొగరాజు సుందర్రావు కుటుంబం టిడిపి ఆవిర్భావం నుండి పార్టీకి అంకితభావంతో సేవలు అందించారని, పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్త కుటుంబమన్నారు. రెండు సంవత్సరాల క్రితం సుందర్రావు కుమారుడు గుండెపోటుతో మరణం, మళ్లీ భార్య మరణం కుటుంబానికి తీరనిలోటన్నారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థిని ఎంపిక

చాగలమర్రి : చాగలమర్రిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని కె.అస్మా జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయినట్లు హెచ్‌ఎం కోటయ్య మంగళవారం తెలిపారు. విద్యార్థినిని, పిడి దాదాపీర్, పిఇటి భారతిలను హెచ్‌ఎం కోటయ్య, మండల వైస్ ఎంపిపి ముల్లా రఫీ, విద్యా కమిటీ చైర్మన్ అబ్దుల్లా, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థినితో హెచ్‌ఎం

సిఐటియు జిల్లా మహాసభకు తరలివెళ్లిన కార్మికులు

ప్రజాశక్తి - డోన్

నంద్యాల పట్టణంలో మంగళవారం జరిగిన సిఐటియు జిల్లా రెండవ మహాసభకు డోన్ పట్టణం నుంచి కార్మికులు వాహనాల్లో అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కార్మికుల వాహనాలను సిఐటియు సీనియర్ నాయకులు కొండయ్య జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నక్కీ శ్రీకాంత్, శివరాం, మండల అధ్యక్ష కార్యదర్శులు రామాంజనేయులు, భాస్కర్ రెడ్డి, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చిన్న రహిమాన్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తెలుగు విజయ్, వివోఎ యూనియన్ నాయకులు గుండాలయ్య, లక్ష్మీనారాయణ, లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మన్న, రామచంద్రుడు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీనివాసులు, రాంబాబు, మనోహర్, సున్నంబట్టిల కార్మిక సంఘం నాయకులు నాగమద్దయ్య, నాగన్న, కార్మికులు పాల్గొన్నారు.

జెండా ఊపి కార్మిక దండును ప్రారంభిస్తున్న సిఐటియు నాయకులు

దశలవారీగా గ్రామాల అభివృద్ధికి కృషి

బేతంచెర్ల : బేతంచర్ల మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి దశలవారీగా కృషి చేస్తున్నామని ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆర్ బుక్కాపురం గ్రామంలో రూ. 20 లక్షలతో జరుగుతున్న సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులను ఎంపీపీ నాగభూషణం రెడ్డి, ఇంజనీర్ గణేష్‌లు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మునేశ్వర్ రెడ్డి, ఇంజనీర్ రాజశేఖర్ రెడ్డి, గణేష్, ఎద్దులన్న, నాగరాజు తాతలు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎంపిపి నాగభూషణం రెడ్డి

గూటిపల్లెలో డ్రైనేజీ కాల్వల నిర్మాణాలకు భూమిపూజ

గ్రామంలోని సమస్యలను పరిష్కరిచేందుకు రాజకీయాలకతీతంగా కృషి చేస్తున్నామని గూటిపల్లె గ్రామ సర్పంచ్ శ్రీరాములు, వైస్ ఎంపీపీ రంగస్వామి అన్నారు. మంగళవారం మండలంలోని గూటిపల్లె గ్రామంలో రూ. 15 లక్షలతో డ్రైనేజీ కాలువల నిర్మాణాలకు వారు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మంత్రి బుగ్గల రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. నాయకులు భరణి మోహన్ రెడ్డి, సుధాకర్, వెంకటేశ్వర్ రెడ్డి, మద్దిలేటి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరి శాలివాహనులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - బనగానపల్లె

కుమ్మరి శాలివాహనులను అన్ని విధాలా ఆదుకుంటామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని నాగులకట్ట వీధిలో ఉన్న రాములవారి ఆలయ అవరణంలో కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కుమ్మరి సురేష్ బాబు ఆధ్వర్యంలో యాగంటి ఉమా మహేశ్వర స్వామి కుమ్మరి, శాలివాహన సంక్షేమ సంఘం-2023 క్యాలెండర్‌ను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డిలు ఆవిష్కరించారు. కుమ్మరి కుల వృత్తితో తయారు చేసిన నెల్లూరు టెర్రాకొట్ నీటి జగ్గును ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి కుమ్మరి శాలివాహన సంఘం సభ్యులు బహూకరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ శాలివాహన సంఘానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. అన్ని కులాల కన్నా శాలివాహనుల సంఘం కలిసిమెలిసి ఐక్యంగా ఉండడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. 2023 నూతన ఆంగ్ల సంవత్సరంలో బనగానపల్లె నియోజకవర్గం ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. పట్టణంలో మొల్లమాంబ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షులు సోమేష్, రిటైర్డ్ సిఐ నాగేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, జిల్లా నాయకులు లింగన్న, మధు, నియోజకవర్గ కుమ్మరశాలివాన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు బాబయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శివరామ మద్దిలేటి, గౌరవ సలహాదారులు నాగరాజు, కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు నాగభూషణం, కోవెలకుంట్ల అధ్యక్షులు జ్యోతీశ్వర్, అవుకు మండల అధ్యక్షులు రఘురాం, నాయకులు శివయ్య లక్ష్మన్న కల్లుగొట్ల వెంకటసుబ్బయ్య, కమలపూరి వెంకటరాముడు, నందవరం శివుడు, శ్రీనివాసులు, కొత్తపేట రామ సుబ్బయ్య, సోమన్న, పెద్ద తిమ్మరాజు, గోవిందిన్నె వెంకటసుబ్బయ్య, పాతపాడు మహేష్, సోమన్న, హరి, వెంకట రాముడు ,రామసుబ్బయ్య తిమ్మరాజు, తిరుపాలు, శివరామ కిట్టు, బెజ్జన్న, శివయ్య, మహేశ్వరయ్య, శివుడు, శ్రీనివాసులు, శ్రీరాములు, రాజేశ్వరి, కే లక్ష్మీదేవి, శ్రీలక్ష్మీ దేవి, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కుమ్మరి శాలివాహన సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

అభివృద్ధి పనులకు రూ. 11 కోట్లు

- మండలి విప్, ఎమ్మెల్యే సహకారంతో నెరవేరనున్న చాగలమర్రి ప్రజల కల

- వైసిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబూలాల్

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రిలో అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి జగనన్న సుమారు 11 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హర్షదాయకమని, మండలి విప్ గంగుల, ఎమ్మెల్యే నానీల కృషి వల్లనే నిధులు మంజూరయ్యాయని వైసిపి మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్ తెలిపారు. సిఎం మంజూరు చేసిన నిధులతో మురికి కాలువల మరమ్మతులు, కొత్తగా మురికి కాలువల నిర్మాణం, తాగునీటి పైపులైన్ల ఏర్పాటు పనులు చేపట్టుటకు ఆర్‌డబ్ల్యూయస్ డిఈ రమేష్ బాబు మంగళవారం చాగలమర్రిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఓపెన్ డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టుటకు త్వరలో టెండర్ పిలుస్తారన్నారు. ఉప సర్పంచ్ షేక్ సోహెల్, ఆళ్లగడ్డ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రామకృష్ణ నాయక్, మండల కో ఆప్షన్ సభ్యులు జిగ్గీ గారి ఇబ్రహీం, వైసిపి నాయకులు అబ్దుల్లా, మాబుసున్న, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు దినేష్, కృష్ణ నాయక్, కోటి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజ్ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న డిఈ

హ్యాండ్‌బాల్ రాష్ట్ర పోటీలకు విద్యార్థులు ఎంపిక

ఆత్మకూర్ : ఈ నెల 28, 29, 30వ తేదీలలో అనంతపురం జిల్లా కదిరిలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-14 హ్యాండ్ బాల్ పోటీలకు ఆత్మకూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అక్మల్, వహీద్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక పీఈటీలు విద్యార్థులను అభినందించారు. పాఠశాల ఇన్చార్జి.హెచ్‌ఎం చరిత మాట్లాడుతూ వీరు రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ చాటి జాతీయ జట్టుకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాల్ బాడ్మింటన రాష్ట్ర పోటీలకు దుద్యాల విద్యార్థి ఎంపిక

కొత్తపల్లి : రాష్ట్రస్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు దుద్యాల గ్రామం ఉన్నత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి గంగాధర్ రెడ్డి ఎంపికైనట్లు పాఠశాల హెచ్‌ఎం అయూబ్ అహ్మద్, వ్యాయామ ఉపాధ్యాయులు చంద్రశేఖర్ తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యార్థి గంగాధర్ రెడ్డి అండర్-14 బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనపరచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారని చెప్పారు. విద్యార్థిని ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, పలువురు సీనియర్ క్రీడాకారులు అభినందించారు. పాఠశాల కమిటీ చైర్మన్ రమణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాపనంతపురంలో జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

ఆత్మకూర్ : మండలంలోని బాపనంతపురం గ్రామంలో ఎబిఎన్ సంఘస్తులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు మంగళవారం నిర్వహించారు. పోటీల ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆత్మకూరు పీఈటి పుల్లయ్య హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, ఉత్సాహానికి తోడ్పడతాయని తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

యాగంటి హుండీ కానుకలు లెక్కింపు

ప్రజాశక్తి - బనగానపల్లె

మండలంలోని యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థానంలో భక్తులు హుండీలో చెల్లించుకున్న కానుకలను మంగళవారం లెక్కించారు. దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ పి.హరిశ్చంద్రా రెడ్డి, ఆలయ ఈవో చంద్రశేఖర్ రెడ్డి, చైర్మన్ తోట బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో 5 నెలల 13 రోజులకు సంబంధించి హుండీ కానుకలను లెక్కించారు. ఇందులో నగదు రూ.28,46,004, బంగారం 8 గ్రాముల 800 మిల్లీ గ్రాములు, వెండి 690 గ్రాములు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సేవకులు, పోలీసు అధికారులు, కెనరా బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే

రుద్రవరం : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని బెస్త కాలనీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. స్థానిక సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఆయన వెంట వైసిపి సీనియర్ నాయకుడు, పుట్లాలమ్మ క్షేత్రం చైర్మన్, గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీచైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, సర్పంచ్ బైరి విజయలక్ష్మి, తాసిల్దార్ వెంకట శివ, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఉపాధి ఏపీఓ ప్రతాప్, పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్, పిఆర్ ఏఈ వెంకటరాముడు, ఏవో జ్యోతి, విద్యుత్ రాఘవేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డి

వాలంటీర్లు సైనికుల్లా పని చేయాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు

రాష్ట్ర ప్రభుత్వం నియమించిన వాలంటీర్ల వ్యవస్థ చాలా అద్భుతంగా ఉందని, వాలంటీర్లు వీర సైనికులుగా పని చేయాలని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం సున్నిపెంటలోని రెడ్ల కళ్యాణమండపంలో సచివాలయం, వాలంటీర్ల వ్యవస్థ ఏ విధంగా పని చేయాలనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నది వాలంటీర్లేనని అన్నారు. సచివాలయ కన్వీనర్లు వాలంటీర్ల పనితీరు పరిశీలించి తగు సూచనలు ఇవ్వాలన్నారు. వాలంటీర్స్ బాగా పని చేస్తే రాష్ట్రంలో రానున్న ఎన్నికలలో 175కు 175 స్థానాలు వస్తాయన్నారు. కార్యక్రమంలో వైసిపి సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి, సచివాలయ కన్వీనర్లు ఎం.ఏ.రజాక్, వట్టి వెంకట్ రెడ్డి, మల్లికార్జున, సరస్వతి, బద్రునాయక్, గుండయ్య యాదవ్, మైమూన్, కార్యకర్తలు పాల్గొన్నారు. **రుద్రవరం :** ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రజల వద్దకు వెళ్లాలని ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. రుద్రవరంలోని అమ్మవారి శాల కళ్యాణ మండపంలో వాలంటీర్లు, మండల కన్వీనర్లు, గృహ సారథులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పుట్లాలమ్మ క్షేత్రం ఆలయ కమిటీ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డి, ఎంపీపీ బాలస్వామి, కన్వీనర్ నరసింహారెడ్డి, నాయకులు ఎర్రం నర్సిరెడ్డి, కార్యకర్తలు, కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారథులు పాల్గొన్నారు. **బనగానపల్లె రూరల్ :** పార్టీకి పట్టుకొమ్మలు కార్యకర్తలే అని, వారిని విస్మరిస్తే ఆ పార్టీ మనుగడ అసాధ్యమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో బనగానపల్లి మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నియోజకవర్గ అబ్జర్వర్ అఫ్జల్ ఖాన్ గారు, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి, వైసిపి యువ నాయకులు కాటసాని ఓబుల్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గుండం శేషి రెడ్డి, మండల కన్వీనర్ గుండం నాగేశ్వర్ రెడ్డి, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఎన్ని సంక్షేమ పథకాలు అందిస్తున్నా పార్టీ బలోపేతం కోసం సచివాలయానికి ముగ్గురు గృహ సారథుల నియామకం చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షుడు పసుపుల జనార్దన్ రెడ్డి, ఆర్యవైశ్య నాయకుడు నూకల వెంకటసుబ్బయ్య, కోడూరు రామచంద్రారెడ్డి, పసుపల శేఖర్, పిఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, నందవరం తులసి రెడ్డి, ఎవరెస్టు బాబు, తమ్మడపల్లె వెంకట రామిరెడ్డి, గుండా రవికుమార్, ఎస్ఎస్ఎం సుబ్రహ్మణ్యం, గుండా బాలాజీ, విఠలాపురం వీరారెడ్డి, కైపా ప్రతాప్, బండి బ్రహ్మానందరెడ్డి, సైకిల్ షాప్ మహబూబ్ వలి, జిటి వెంకటరామిరెడ్డి, సాదుల శివశంకర్ రెడ్డి, ఈసారి ఎల్లయ్య, పసుపల సర్పంచ్ మోహన్, ఈశ్వర్ నాయక్, విడుదల శివశంకర్ రెడ్డి, కాపుల పల్లె కొండారెడ్డి, బనగానపల్లె ఎంపీటీసీ వెంకట సుబ్బయ్య, టంగుటూరు హనుమంతరెడ్డి, కిషోర్ బాబు, భానుముక్కల సహకార సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, మండల కో ఆప్షన్ మెంబర్ అనిల్, వెంకటాపురం శ్రీనివాసరెడ్డి, కాపులపల్లె మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

EP 74/2011 in OS 243/2009

ఎం. వీరన్న .... DHr

Vs

జి. సాయిబాబా .... JDr

పై EP లో EP షెడ్యూలు ఆస్తి జి. సాయిబాబా గారిది JDr తేది **28-12-2022**న పై కోర్టులో వాదయం గం॥ **10-30** గంటలకు వెలం వేయబడును.

షెడ్యూలు

House situated in Kurnool Dist. (Now Nandyal Dist) Nandyal Registration Dist. Banaganapalli Sub-Dist, within the limits of Banaganapalli Village,

Door No.	Ward No.	Assesment	Dira
99	15	4590	Propriety

Bounded by :
East : Pasupala Subbarayudu House
West : Sana Rajamma House,
North : Gadugu Ramaiah House,
South : Sarkar Road

East : West : 41/2 Yards or 3.965 Mts
North: South : 11 Yards or 10.05 Mts

Dhr Value : **1,00,000/-**
Auin Value : **70,000/-**

కోర్టు వారి ఉత్తర్వులతో

వేలం : **28-12-2022**

కె. యూసుఫ్ హుసేన్
కె. ఖాజా హుసేన్ సాహెబ్
అడ్వకేట్స్,
బనగానపల్లె.